# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 25, మే 2025 | 16 పేజీలు


## మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలి




16లో

# రుణాలు వచ్చేదేవరికీ..?

- ముగిసిన రాజీవ్ యువ వికాస్ ఇంటర్వ్యూలు
- ఇంటర్వ్యూల ద్వారా అర్హుల ఎంపిక సాధ్యమేనా...?
- అర్హులకా.. కార్యకర్తలకా.. ఎవరికీ మంజూరు చేస్తారు..?
- అర్హుల జాబితాలో తమ పేరు ఉంటుందో లేదో..?
- చర్చించుకుంటున్న అప్లికేషన్ దారులు..

2లో

బీర్ పూర్ ప్రభాతవార్త. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో మండల పంచాయతీ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ అప్లికేషన్ దారులకు ఇంటర్వ్యూలను, మండల ప్రత్యేక అధికారి, మండల పంచాయతీ అధికారి, కే డిసిసి బ్యాంకు మేనేజర్, సిపిఓల సమక్షం లో 3 రోజుల పాటు చెప్పినప్పటికీ ఎవరికి రుణం మంజూరు చేయబడు తుంది అని అసలు ఇంటర్వ్యూ ద్వారా అర్హుల ఎంపిక సాధ్యమవుతుందా..? అని అప్లికేషన్ దారులు ప్రశ్నించుకోవడం కనిపించింది.

## పుష్కరాలలో పుణ్య స్నానం ఎంతో

# పుణ్యం..

- కాళేశ్వర ఆలయానికి పోటెత్తుతున్న భక్తులు..
- పెరుగుతున్న భక్తుల రద్దీ..
- వైద్య సేవలకు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలి..
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు..

కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర వైద్య సేవలకు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు శనివారం కాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్ స్వామి దర్శనానికి క్యూ లైన్ ఉన్న భక్తులతో మాట్లాడారు.

ప్రభాతవార్త మంథని



2లో
















# రుణాలు వచ్చేదెవరికీ..?

## ముగిసిన రాజీవ్ యువ వికాస్ ఇంటర్వ్యూలు

## ఇంటర్వ్యూల ద్వారా అర్హుల ఎంపిక సాధ్యమేనా...?

## అర్హులకా.. కార్యకర్తలకా.. ఎవరికీ మంజూరు చేస్తారు..?

## అర్హుల జాబితాలో తమ పేరు ఉంటుందో లేదో..?

## చర్చించుకుంటున్న అప్లికేషన్ దారులు..






**బీర్ పూర్ ప్రభాతవార్త.** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో మండల పంచాయతీ కార్యాలయంలో గురువారం , శుక్రవారం రోజు రాజీవ్ యువ వికాస్ అప్లికేషన్ దారులకు ఇంటర్వ్యూలను , మండల ప్రత్యేక అధికారి,మండల పంచాయతీ అధికారి, కే డిసిసి బ్యాంకు మేనేజర్, సిపిఓల సమక్షంలో 3 రోజుల పాటు పగడ్బందీగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క అప్లికేషన్ దారుడు ఇంటర్వ్యూకు అటెండ్ కావాలని ఎంపీడీవో తెలియపరచగా మండల ఆఫీసులో ఉదయం నుండి ఇంటర్వ్యూల కోసం భారీగా ఆశవహులు బారులు తీరి కనిపించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు ప్రతి ఒక్కరూ తమ తమ అప్లికేషన్ పత్రాలతో వారి వారి క్రమ సంఖ్య వచ్చేవరకు ఎదురుచూస్తూ కార్పొరేషన్ రుణాలకు అర్హత పొందటానికి తహతపడుతూ ఉద్యోగ ఇంటర్వ్యూలకు సిద్ధం అయిన విధంగా రుణాలు పొందటం కోసం జరిగే ఇంటర్వ్యూకు ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారు ఎలా అడుగుతున్నారు ఏం చెప్పాలి అని చర్చించుకుంటూ లైన్లో బారులు తీరి ఒకరికొకరు ప్రశ్నించుకుంటూ ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ముగిసిన ఇంటర్వ్యూలు ఇంటర్వ్యూ ద్వారా అర్హుల ఎంపిక సాధ్యమేనా..? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కోసం అర్హులను ఎంపిక చేయటానికి మండల కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తుండగా ఈ ఇంటర్వ్యూ నే ప్రమాణికంగా తీసుకొని ఇంటర్వ్యూ ద్వారా రుణానికి అర్హత పొందటం సాధ్యమేనా అని అప్లికేషన్ దారులు చర్చించుకోవడం కనిపించింది. ఇంటర్వ్యూ ద్వారా అన్ని అర్హతలు ఉండి తగిన సమాధానాలు చెప్పినప్పటికీ ఎవరికి రుణం మంజూరు చేయబడుతుంది అని అసలు ఇంటర్వ్యూ ద్వారా అర్హుల ఎంపిక సాధ్యమవుతుందా..? అని అప్లికేషన్ దారులు ప్రశ్నించుకోవడం కనిపించింది. రుణాలు వచ్చేది ఎవరికీ..? లబ్ధి పొందేవారు ఎవరు..? రెండు రోజులుగా రాజీవ్ యువ వికాస్ అప్లికేషన్ దారులలో అర్హుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహించగా ఇందులో అర్హత పొంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందే వారు ఎవరు..? రుణాలు వచ్చేది ఎవరికీ..? అనేది అంతుచిక్కని ప్రశ్నగా ఉందని సామాన్య జనం చర్చించుకోవడం గమనర్హం. ఏది ఏమైనా తమ తమ అదృష్టం పరీక్షి ంచుకోవాలని ఎంతో కష్టపడి రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లికేషన్ చేసుకుందామని చివరి ప్రయత్నం గా ఇంటర్వ్యూ కు కూడా అటెంప్ట్ చేస్తున్నామని తప్పకుండా అర్హుల జాబితాలో తమ తమ పేర్లు ఉంటాయని భారీగా ఆశావహులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా అర్హులైన వారికే రుణ మంజూరు చేస్తారా లేక తమ తమ కార్యకర్తలకు నాయకులకు రుణ మంజూరు చేస్తారా ఎవరికి రుణం మంజూరు చేస్తారు.? అనేది తెలియాలంటే జూన్ రెండవ తేదీ వరకు ఎదురు చూడాల్సిందే. ఎంతమంది అర్హులకు రుణాలు మంజూరు చేస్తారు..? మండలంలో మొత్తంగా అన్ని గ్రామాలలో కలుపుకొని 1300 వరకు అప్లికేషన్లో రాగా అందులో నుండి 1100 వరకు దరఖాస్తు ఫారంలను మండల ఆఫీసులో అందజేశారు. అందులో నుండి ఇంటర్వ్యూకు దాదాపు 1000 మంది వరకు అటెండ్ చెసి ప్రతి ఒక్కరూ ఇంటర్లో సెలెక్ట్ కావడానికి ప్రయత్నం చేశారు. మండలంలో అప్లికేషన్ దారులు అంతా ఇంటర్వ్యూకు అటెండ్ అవుతే వారిలో నుండి ఎంతమంది అర్హులకు ఎన్ని యూనిట్లు మంజూరు చేస్తారు..? అసలు రుణానికి సంబంధించి గ్రామానికి ఎన్ని యూనిట్లు వస్తాయి..? అర్హులైన వారికే యూనిట్ వస్తాయా..? లేక పైరవీ దారులకు వస్తాయా..? కార్యకర్తలకు వస్తాయా..? ఏం తెలియట్లేదని సామాన్య జనం వాపోతున్నారు. మండలంలో ఇంత పెద్ద మొత్తంలో అప్లికేషన్ దారులు అప్లికేషనులు సమర్పించడంతో మండలానికి మొత్తంగా వచ్చే యూనిట్లు ఎన్ని ఇంత కష్టపడి అప్లికేషన్ సమర్పించిన వారికి రుణం మంజూరు అవుతుందా లేదా అని చర్చించుకుంటూ ఒకరీ సందేహాలు ఒకరికి తెలుపుకుంటూ ప్రశ్నించుకోవడం కనిపించింది. అర్హుల జాబితాలో తమ పేరు ఉంటుంది ..! ప్రభుత్వం అధికారులపై గట్టి నమ్మకంతో ఉన్నం. . అప్లికేషన్ దారుల అభిప్రాయం. ఎంతో కష్టపడి రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లికేషన్ సమర్పించి చిట్టచివరి మెట్టుగా ఇంటర్వ్యూ కూడా పూర్తి చేసి సక్సెస్ గా నిలిచిన అప్లికేషన్ దారులు తమ తమ గ్రామానికి ఎంత మందికి రుణాలు మంజూరు అవుతాయని..? మంజూరు అయిన యూనిట్లలో తమ పేర్లు ఉంటాయా ..? తము అర్హత సాధిస్తామా లేదా అని..? అనుకుంటూనే ఏది ఏమైనా ప్రభుత్వం అధికారుల ద్వారా చేపడుతున్న ఇంటర్వులపై పూర్తి నమ్మకం ఉందని ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులైన వారిని రాజీవ్ యువ వికాస్ పథకం లబ్ధిదారులుగా ఎంపిక చేస్తారని గట్టి నమ్మకంతో ఉన్నామని అర్హుల జాబితాలో తమ పేర్లు ఉంటాయని సంతోషంతో తెలుపుతూ ప్రభుత్వం నుండి వచ్చే రుణంతో వ్యాపార రంగంలో రాణిస్తామని తప్పకుండా తమకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహం అందుతుందని ఇంటర్వ్యూ పూర్తి చేసిన అప్లికేషన్ దారులు తెలిపారు. ఏది ఏమైనా ఎవరు అర్హత సాధిస్తారు ఎవరు అనర్హులుగా నిలుస్తారు అనేది తెలియడానికి జూన్ 2 వ తేదీ వరకు ఎదురు చూడాల్సిందే.

## కాళేశ్వర ఆలయానికి పోటెత్తుతున్న భక్తులు..

### పెరుగుతున్న భక్తుల రద్దీ..

### వైద్య సేవలకు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలి...

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు..

**కాళేశ్వరం, మే 24, ప్రభాతవార్త :** కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర వైద్య సేవలకు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు శనివారం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్ స్వామి దర్శనానికి క్యూ లైన్ ఉన్న భక్తులతో మాట్లాడారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మూర్ఛ వచ్చి పడిపోగా, భక్తురాలు సొమ్మసిల్లి పడిపోయిన సందర్భంగా తక్షణమే తక్షణ వైద్య సేవలు అందించడానికి వీలుగా దేవాలయంలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని వాకిటాకీ ద్వారా వైద్యాధికారులను ఆదేశించారు. దేవాలయం వద్ద భక్తుల రద్దీ అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితులకు తక్షణ వైద్యసహాయం అందించేలా అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేయాలని సూచించారు. రానున్న మూడు రోజులు భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని, ముందస్తు చర్యలు తీసుకోవడం అనివార్యమని తెలిపారు. భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయం సమీపంలో అంబులెన్స్ ను 24 గంటల పాటు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా, అత్యవసర వైద్య సేవలకు అవసరమయ్యే వైద్య సిబ్బంది, మందులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే పలు చర్యలు తీసుకున్నామని, మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి లోనవ్వకుండా ఉండేందుకు అధికారులు వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మూర్ఛ, కళ్ళు తిరిగి పడిపోయిన మహిళను హుటాహుటిన వైద్య సేవలకు తరలించడం పట్ల సిబ్బందిని అభినందించారు.









## జూన్ 30 వరకు ఆస్తి పన్ను చెల్లింపుల గడువు

### పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ( 202526 ) సంబందించిన ఆస్తి పన్ను పెనాల్టీ లేకుండా చెల్లించడానికి జూన్ 30, 2025 వరకు మాత్రమే గడువు ఉన్నందున పన్నుచెల్లింపుదారులు త్వరపడాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఇంటింటికీ ఆస్తి పన్నుల డిమాండ్ నోటీసుల పంపిణీ ప్రక్రియ మరో మూడు రోజుల్లో ముగియనుందని అన్నారు. డిమాండ్ నోటీస్ రాకున్నప్పటికీ ఆన్ లైన్ లో లేదా నగర పాలక సంస్థ కార్యాలయ కౌంటర్ లో లేదా ప్రభుత్వ మీ సేవా కేంద్రాల్లో లేదా, ఇంటి ముందుకు వచ్చే వార్డు అధికారుల వద్ద పన్ను చెల్లించవచ్చని తెలిపారు. జూన్ 30, 2025 తరువాత ప్రతినెలా ఆస్తి పన్ను మొత్తం పై రెండు శాతం పెనాల్టీ విధించడం జరుగుతుందని తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ప్రభుత్వ , ప్రభుత్వేతర ఆస్తులు 51,014 ఉండగా 15, 176 ఆస్తులకు సంబందించి పన్ను ఇప్పటివరకు చెల్లించారని తెలిపారు. మిగిలిన 35, 838 పన్ను చెల్లింపుదారులు కూడా వెంటనే ఆస్తి పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## గోదావరిఖనికి చేరిన బిసి మేలు కొలుపు రథయాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త. బిసి ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిసి మేలు కొలుపు రథ యాత్ర శనివారం గోదావరిఖనికి చేరుకుంది. పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి గోదావరిఖని చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఫూలే, అంబేద్కర్, కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలు, అమరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా, ఉద్యోగ, వ్యాపాం, రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమేంతో మాకంత వాటా అంటూ నినాదించారు. ఈ సందర్భంగా బిసి ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42శాతం రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని, తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. బిసిల ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బిసి జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బిసి ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బిసి మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని, ఈ యాత్ర అలంపూర్‌లో ముగుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు చిందం సునీత, నాయకులు బండ నిఖిల్, వడ్డేపల్లి మనోహర్, గుమ్మూల శ్రీనివాస్, జక్కని శ్రీకాంత్, అశోక్ తదితరులున్నారు.

# తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీకి వివేక్ కుటుంబం ద్రోహం చేయవద్దు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ గజ్జెల కాంతం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తున్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ కుటుంబం కుల రాజకీయాలు మానుకోవాలని ప్రజా సంఘాల జెఎసి 2చెర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గజ్జెల కాంతం అన్నారు. పెద్దపల్లి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల సంగమ సరస్వతి నది సరస్వతి పుష్కరాల ప్రారంభానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఫోటో లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు చేయించడం తగదన్నారు. మచ్చలేని నాయకుడిగా నీతి నిజాయితీతో పనిచేస్తున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు లేకుంటే వివేక్ కు కాంగ్రెస్ లో స్థానం ఉండేదా అని మండిపడ్డారు . కాకా వెంకటస్వామి కాంగ్రెస్ కోసమే పనిచేశారని ఆయనకు పార్టీ అనేక పదవులు కట్టబెట్టిం దన్నారు. కేంద్రమంత్రిని చేసి గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. వివేక్ పూటకో పార్టీ మారీ కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్‌లోకి, బిఆర్ఎస్ వీడి బీజేపీలోకి, బిజెపిలో నుండి కాంగ్రెస్ వచ్చి పార్టీ కండువాలు మార్చడంలో దిట్ట అని, ఇటీవల మంథనికి చెందిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధును ఎప్పుడు ఎక్కడ కలిసావో తమకు తెలుసన్నారు. కాంగ్రెస్ ఎంపీ కోసం బీఆర్ఎస్ నాయకుడు పుట్ట మధు ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. శ్రీధర్ బాబును ఎదుర్కొనే దమ్ము లేక పుట్ట మధు వివేక్ కుటుంబాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో మధు జోక్యం అవసరం లేదని, వివేక్ తో ములాఖాత్ అయి శ్రీధర్ బాబుపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే వివేక్ ఢిల్లీలో బీజేపీ నాయకులను కలిసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీపై ఇష్టం లేకుంటే తనకు నచ్చిన పార్టీలోకి వెళ్లాలని, కండువాలు మార్చడం వివేక్ కు అలవాటేనని అన్నారు. కాంగ్రెస్ దయాధాక్షి ణ్యాలతో దేశంలో గొప్ప సంపన్నునిగా ఎదిగి ఆపార్టీకి నష్టం చేయాలని కుట్రలు చెస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ధనబలంతో కృత్రిమ ఆందోళనలు చేయించడం వివేక్ అలవాటన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందాల్సి న ఫలాలను పొందడానికి ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు వివేక్ అనేక కుట్రలు పన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి మెప్పుకోసం మంత్రి శ్రీధర్ బాబును బద్నాం చేయాలనుకుంటున్నావని నిలదీశారు. ప్రోటోకాల్ గురించి పూర్తిగా తెలుసా అని అడిగారు. ప్రోటోకాల్ సమస్య ఉంటే జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు పిర్యాదు చేసుకోవాలని సూచించారు. తాము తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేశామని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. వేల కోట్ల అధిపతి కుటుంబానికి ఎస్సీ రిజర్వేషన్ ఎందుకు అని, వివేక్ కుటుంబంలో పిల్లలకు దళితులలో వివాహ బంధుత్వాలు ఉన్నాయా అని నిలదీశారు. ఎస్సీల పేరు చెప్పుకునే అర్హత కూడా వివేక్ కుటుంబానికి లేదన్నారు. 30 ఏళ్ళ యువకునికి ఎంపీ టికెట్ ఇప్పించి తన భుజస్కంధాలపై వంశీ కృష్ణ గెలుపు భారాన్ని మోసిన మంచి మనిషి మంత్రి శ్రీధర్ బాబును ఎలా విమర్శిస్తారని మండిపడ్డారు. సమస్యలుంటే అధిష్టానం వద్ద చర్చించుకోవాలే తప్ప వెనకనుండి పార్లమెంటు పరిదిలో టికెట్ పై గెలిచిన పార్టీకి, గెలిపించిన వారికి వ్యతిరేకంగా ఆందోళనలు చేయడాన్ని తప్పుబట్టారు. ఇక్కనైనా పార్టీ కోసం పని చేయాలని, లేదంటే పార్టీ నుండి బయటకు వెళ్లాలని సలహా ఇచ్చారు. అనంతరం టిపీసీసీ అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానకొండూర్ మాజీ జెడ్పిటిసి కొండ్ర స్వరూప, మల్యాల తిరుపతి, మంథని సత్యం, తోకల మల్లేష్, ఐరుగురాల మహేందర్, కర్ణ కృష్ణ,బూడిద శంకర్, అక్కపాక సంపత్, సాట్ల అమరజ్యోతి, పులిపాక శ్రీనివాస్, రొడ్డ రాజేశ్వర్ రావు, అక్కపాక సదయ్య, జాని, క్యాదాసి ప్రభాకర్, సుద్దాల లక్ష్ మ్న్, గజ్జల ఆనంద రావు, నీరుకుల్ల అనిల్, భీమారపు సతీష్, తప్పట్ల అంజమ్మ, మైసని మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## వృద్ధుడిపై పోక్షో కేసు నమోదు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో 7 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన 70 సంవత్సరాల వృద్ధుడిపై పోలీసులు పోక్షో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.వివరాల్లోకి వెళితే..తమ కాలనీలో ఉంటున్న మైనర్ బాలికను వృద్ధుడు తన గదిలోకి తీసుకెళ్లి సెల్ ఫోన్ ఇచ్చి ఆడుకొమ్మని చెప్పి,లైంగిక దాడికి పాల్పడ్డట్లు బాలిక నానమ్మ, బంధువులు పోలీసులను ఆశ్రయించగా వృద్ధుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.కాగా..గడచిన వారం రోజుల వ్యవధిలో మెటుపల్లి సర్కిల్ పరిధిలో దీంతో రెండు ఫోక్సో కేసులు నమోదు అయ్యాయి.

## జూదరులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

**-తొమ్మిది మంది అరెస్ట్**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



గన్నేరువరం పోలీస్ స్టేషన్ పరిధిలోని పారు వెళ్ల గ్రామంలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి చేసి తొమ్మిది మంది జూద రులను అదుపులోకి తీసు కున్నారు. మరో ముగ్గురు పరారయ్యారు. వారి వద్ద నుండి రూ. 25,470/ నగదుతో పాటు పేకాట ఆడేందుకు ఉపయోగించిన కార్డులను స్వాధీనం చేసుకున్నారు.శుక్రవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ ఆధ్వ ర్యంలో సిబ్బంది పారువెళ్ల గ్రామ శివారులోని ఒక ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న మూడు ముక్కల పేకాట స్థావరంపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో తొమ్మిది మంది జూదరులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడగా, మరో ముగ్గురు పరారయ్యారు. పట్టుబడిన వారి నుండి స్వాధీనం చేసుకున్న నగదు, పేకాట సామగ్రిని తదుపరి చర్యల నిమిత్తం గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ తెలిపారు.

## దోపిడి దొంగ అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామానికి ఒంట రిగా వెళ్తున్న ఒక మహిళను శుక్రవారం అడ్డగిం చిన ఒక వ్యక్తి, డబ్బులు ఇవ్వమని ఇవ్వకపోతే చంపుతానని అనడంతో భయపడిన ఆ మహిళ తన బ్యాగులో ఉన్న ..4,000 రూపాయలు ఇచ్చింది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.పోలీసుల దర్యాప్తులో నిందితుడు బద్దిపల్లి గ్రామానికి చెందిన సందీప్(20)గా గుర్తించారు.ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టగా శనివారం ఉదయం చింతకుంట చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఐ సాంబమూర్తి తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా, అనుమానాస్పదంగా బైక్‌పై వెళ్తున్న సందీప్‌ను అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో మహిళను బెదిరించి ..4,000 రూపాయలు తీసుకున్నది తానేనని సందీప్ అంగీకరించాడు. ఎస్ఐ సాంబమూర్తి పంచనామా నిర్వహించి డబ్బులను, బైక్‌ను స్వాధీనపరచుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిందితునిపై తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో హాజరుపరిచి రిమాండ్ తరలించారు.



## బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న వృద్ధురాలు

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామానికి చెందిన గుంపుల కొమురమ్మ భర్త పేరు కొమురయ్య 77 సంవత్సరాలు కులం యాదవ అనునామే దీర్ఘకాలికంగా షుగర్ వ్యాధితో బాధపడుతూ మరియు కొద్ది రోజుల క్రితం ఫిట్స్ వ్యాధి రావడంతో పక్షవాతం తో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది తేదీ 235 2025 గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటికి సమీపంలో గల వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నదని మృతురాలి కుమారుడు గుంపుల మల్లయ్య వయసు 40 సంవత్సరాలు అను వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపినారు.

## 125 మంది ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జేఎన్టీయూ మంథనిలో శిక్షణ

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో మొదటి విడత కింద 125 మంది ప్రైవేటు లైసెన్స్ సర్వేయర్లకు జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మన పెద్దపల్లి జిల్లాలో మొత్తం 224 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని ఉన్నారని, మొదటి విడతగా 125 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు మే 26 సోమవారం నాడు ఉదయం 10 గంటలకు తమ యొక్క నిజ నిరూపణ పత్రాలను తనిఖీ చేయుటకు జేఎన్టీయూ ఇంజనీరింగ్ మంథని కళాశాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సేంద్రియ ఎరువులు వాడి అధిక దిగుబడిని పొందండి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



సాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడి పంటలను అధిక దిగుబడి పొందాలని మండల మాజీ మండల అధ్యక్షు డు గోపగాని సాయ గౌడ్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డిలు అన్నారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని మండలంలోని తారపల్లి గ్రామంలో. శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామంలో పలు రకాల పంటలు పండించే రైతులు అధిక మొత్తంలో ఉన్నందుకు ఈ గ్రామాన్ని ఎంచుకోవడం జరిగింది.ముఖ్యంగా ఈ గ్రామంలో మిర్చి మొక్కజొన్న వరి కూరగాయలు పత్తి పంటలను వేసి రైతులు అధిక దిగుబడి సాధిస్తున్నారని వారు అన్నారుపశువులను ప్రతి ఇంట్లో కూడా పశువులను పెంచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏశాస్త్రవేత్తలు శ్రీధర్ సిద్ధి మండల వ్యవసాయ అధికారి నాగార్జున,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు,డైరెక్టర్లుమాజీ సర్పంచులుమాజీ ఎంపిటిసిలుస్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న నాటు సారా పట్టివేత

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అక్రమంగా తరలిస్తున్న నాటు సారాను పెద్దపల్లి ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. శనివారం ఉదయం ఎక్సైజ్ సిఐ నాగేశ్వర్ రావు, ఎస్ఐ జి.జీవన్ సిబ్బందితో రూట్ వాచ్ చేస్తుండగా నాటు సారా తరలిస్తున్న సాగంటి అభిలాష్, పిడుగు కమల్ అనే ఇద్దరని కుమ్మరికుంట గ్రామ శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 7 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు, వీరిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పట్టుకున్న వారిలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎస్.శరత్, కానిస్టేబుల్స్ కె.శ్రీనాథ్,ఎ.కృష్ణ, కె.సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.



**పాస్ పోర్ట్ పోయినది**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లోని ఇంటి వద్ద నుండి బస్టాండ్‌కు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా నా యొక్క పాస్పోర్ట్ నంబర్ ది1581379 గలది ఎక్కడో పడిపోయింది ఎవరికైనా దొరికినచో సెల్ నెంబర్ లో తెలుపగలరు తగిన పారితోషకం ఇవ్వబడును.

నాగుల రమేష్ గొల్లపల్లి

7207882071

# పట్టణంలోని రెస్టారెంట్లు బేకరీలు, దాబాలలో తనిఖీలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు, బేకరీలు, దాబాలలో నిల్వ ఉంచిన పదార్థాలు, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు శనివారం తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడు తున్న రెస్టారెంట్లు బేకరీలు, టిఫిన్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్, నిలువ ఉంచిన పదార్థాలు ను స్వాధీనం పరుచుకొని సుమారుగా రూ. 10వేల 5వందల జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచు లు వాడాలని తెలిపారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగు తుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని, వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని, లేనిచో ఎస్డబ్ల్యూఎం2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, బాలే అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది , హేమంత్, జవాన్ రమేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**-డీఈఓ రాము**

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డీఈఓ రాముఅన్నారు.పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము సందర్శించారు. బోధనలో పిల్లలకు మెలకువలు నేర్పి పాఠశాలలో ప్రవేశాలు పెంచాలని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని, తల్లి దండ్రుల సమాజ భాగస్వామ్యంతో విద్యార్థుల ప్రతిభా పాటవాలను వెలికి తీసి ఫలితాలలో జగిత్యాల జిల్లాని అన్ని విధాల అగ్ర స్థానంలో ఉంచాలని మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశమ్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు, రిసోర్స్ పర్సన్లు అందె శివప్రసాద్, మాసం చిరంజీవి, కోసరి శేఖర్,గంగుల రణధీర్ అన్నం మహేష్,సిరిపురం శ్రీనివాస్, సిరిపురం రాజేష్ ,అంకం దామోదర్ మరియు సీఆర్పీ లు గంగాధర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్‌లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, ఏ ఆర్ అక్బర్, శ్రీరాముల అమరేందర్, చిటిమెల్లి రంజిత్ గుప్తా, నేమూరి భూమయ్య, ఎంబేరి నాగభూషణ్, పెండెం రమేష్, చిట్యాల లక్ష్మీ మ్నారాయణ, చేపూరి కృష్ణారెడ్డి, పడాల లచ్చన్న, డాక్టర్ రమేష్, ముల్క ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అలరించిన వసంత కవి సమ్మేళనం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



భారతి సాహిత్య సమితి ఆధ్వర్యంలో కోరుట్ల సినారె కళా భవనంలో శనివారం సాయంత్రం జరిగిన వసంత కవి సమ్మేళనం అలరించింది. స్వర్గీయ డాక్టర్ అందె వేంకటరాజం స్థాపించిన భారతీ సాహిత్య సమితి గత 50 సంవత్సరాలుగా సాహిత్య సేవలు అందజేస్తూ గత ఏడాది స్వర్ణోత్సవాలు జరుపుకుందని సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ పేర్కొన్నారు. ప్రముఖ కవి పండితులు నేరెళ్ల రామకృష్ణశాస్త్రి కావ్యగానంతో ఈ వసంత కవి సమ్మేళనం ప్రారంభించారు. ఇటీవల పహల్గాంలో ఉగ్రవాదుల చేతిలో హతమైన వారికి, ఇటీవల అకాల మరణానికి గురైన సాహిత్య సమితి ఉపాధ్యక్షులు రాపెల్లి రాజగంగారం గారికి మోనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి కోశాధికారి అందె రాజేంద్ర, సాంస్కృతిక కార్యదర్శి రాజోజు భూమేశ్వర్, అందె శివప్రసాద్, బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, రుద్రమాణిక్యం, జమన్జ్యోతి గంగారాం, రాధాకృష్ణ, నరేందర్, లక్షి మ్కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల ప్రాసెసింగ్ ప్లాంట్ పరిశీలన

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఏకీన్పూర్ లో అయ్యప్ప సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ను జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ శనివారం సందర్శించారు. ప్లాంట్ లోని రెజిస్టర్స్, బిల్ బుక్స్, అండ్ స్టాక్ ని పరిశీలించి, కరెక్ట్‌గా మైంటైన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎడీఎ తిరుపతి, కోరుట్ల వ్యవసాయ అధికారి నాగమణి, మెట్ పల్లి వ్యవసాయ అధికారి దీపికా, ఏఈవో నరేష్, డీలర్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా సందీప్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా సందీప్ నియమితులయ్యారు. ప్రస్తుతం అదే కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనను పూర్తి అదనపు బాధ్యత కింద ప్రిన్సిపాల్ గా నియమిస్తూ కళాశాల విద్య కమిషనరేట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరిం చిన సందీప్ ను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.

# కోరుట్ల వార్త

## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

కథలాపూర్ ప్రభాతవార్త:



కథలాపూర్ మండలం ఊటుపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామీ వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, ధ్వజ స్తంభం,మంటపం నిర్మాణం మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు .ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ స్వామివారి కృపాకటాక్షాలు, ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీం, గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ,వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిపొందుటకు దరఖాస్తు చేసుకున్న ఈబీసీ, ఎస్టీ మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ల లబ్దిదారులకు మున్సిపల్ కమీషనర్ మారుతీ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డిఈఈ సురేష్, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఐ క్రాంతి, వివిధ బ్యాంకుల మేనేజర్‌లు, ఫీల్డ్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు.

## మచ్చలేని మావోయిస్టు నేత నారాయణ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మచ్చలేని మావోయిస్టు నేత నారాయణ అలియాస్ పొట్టవత్తిని నారాయణ అని మాజీ బీసీ కమిషన్ చైర్మన్ బిఎస్. రాములు అన్నారు. కోరుట్ల మండలంలోని సర్వరాజ్ పూర్ గ్రామంలో నారాయణ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బి ఎస్ రాములు శనివారం పరామర్శించి, నారాయణ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్కరిని కూడా ఉద్యమంలో,ఉద్యమం బయట కూడా బాధ పెట్టకుండా మంచి మనిషిగా పేరు తెచ్చుకోవడం గర్వకారణం అన్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. నారాయణ లాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని కనీసం ఆయన గురించి ఆయన ఎప్పుడూ ఆలోచించలేదని ప్రజల కోసమే తపించేవారన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, నారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో వరుసగా కురుస్తున్న వర్షాలతో వడ్ల వీటిలో ధాన్యం తడిసి ముద్ద అవుతుందని ధాన్యం వెంటనే కొనుగోలు చేయకపోవడంతో మొలకలు వస్తున్నాయని బీర్పూర్ గ్రామ రైతులు యువత తమ ఆవేదనను తెలుపుతున్నారు. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో ధాన్యాన్ని కాపాడుకోవడానికి అహర్నిశలు కష్టపడుతున్నా మని తాటిపాత్రలు ఉపయోగించి ధాన్యాన్ని కప్పి ఉంచినప్పటికీ ఎదురుగాలుల వలన వరద నీటి జల్లుల వలన ధాన్యం తడుస్తుందని ఏరు కాలం ఎంతో కష్టపడి పండించిన దాన్యం చేతికి వచ్చిన తర్వాత ఇలా అవ్వడం వలన తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలుపుతున్నారు. ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని వడ్ల బీటీలో తడిసిన ధాన్య ముద్దలు మొలకెత్తిన ధాన్యాన్ని పట్టుకొని రైతులు యువకులు నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలా నష్టం జరిగిందనీ సాధ్యమైనంత తొందరగా సహకార సంఘాల ద్వారా లారీలను సమకూర్చి సాధ్యమైనంత తొందరగా వేను వెంటనే ధాన్యాన్ని తూకం వేసి తరలించాలని, ఇంకా కూడా వడ్లు కొనుగోలు చేయడానికి నిరీక్షి స్తే ఇప్పుడు కొనుగోలు చేయకపోతే చాలా నష్టపోతామని వెంటనే తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతు నష్టపోకుండా ఆదుకోవాలని తమ ఆవేదనను తెలియజేశారు. రైతుల తరఫున ఆవేదన వ్యక్తం చేసిన వారిలో బీర్పూర్ గ్రామ రైతులు మాజీ ప్రజాప్రతినిధులు యువజన సంఘాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## పిఎం పోషణ్ అమలులో జగిత్యాల జిల్లాకు ప్రథమ స్థానం

విద్యాశాఖను అభినందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం పోషణ్ పథకంలో మధ్యాహ్న భోజనం అమలులో రాష్ట్రములోనే జగిత్యాల జిల్లాకు ప్రథమ స్థానం లభించిందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా విద్యాశాఖను అభినందించారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం విషయములో విద్యార్థులకు సక్రమమైన విధానములో, నాణ్యమైన, శుభ్రమైన పద్ధతిలో ఆహారాన్ని అందించేలా సంబంధిత జిల్లా అధికారుల పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శిస్తూ, తగిన సలహాలు, సూచనలు చేస్తూ పౌష్టిక ఆహారం ఆరోగ్యం పట్ల పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మంజూరైన మధ్యాహ్న భోజన బిల్లులను జాప్యం లేకుండా వెనువెంటనే మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు చెల్లిస్తూ విద్యార్థులకు కూడా పోషన్ పక్వాడాలో భాగంగా ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా సహకరించిన జిల్లా విద్యాధికారి కె.రాము ని సంబంధిత ప్రధానఉపాధ్యాయులకు, ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు. రాబోవు విద్యా సంవత్సరంలో కూడా ఇదేవిధంగా కృషి చేయాలని సూచించారు.

## ఘనంగా టిపిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు

కొడిమ్యాల,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకుడని, పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న అతని సేవలు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్యాల, కొడిమ్యాల మండలాల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులు అంజన్ కుమార్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ గౌడ్, మాజీ కేడీసిసిబి డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగభూషణ్ రెడ్డి, కంచర్ల రవి, మ్యాకల మల్లేశం, ముమ్మాడి స్వామి, గడ్డమీది గంగయ్య, గడ్డం చంద్రమోహన్ రెడ్డి, కోలపురం రమేష్, నర్సయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో శ్రీ గాయత్రీ అనాథ వృద్ధాశ్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ సేవలు అమోఘమని కొనియాడారు. ఆయనే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం , మాజీ కౌన్సిలర్లు అల్లే గంగసాగర్ దాసరి ప్రవీణ్, సత్యం, వీరబత్తిని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, ప్రవీణ్ రావు, భిక్షు, నిరంజన్, క్రాంతి, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహేష్ కుమార్ గౌడ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్హత నిబంధనతో చాలా మంది జీ.పి.ఓ.పరీక్ష కు దూరం

హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

మే 25 ఆదివారం జరిగే జీపీవో రాత పరీక్ష కు డిగ్రీ,ఐదేళ్ల సర్వీస్ తో పాటు ఇంటర్ విద్యార్హత పెట్టారని, దీనికి తోడు పాత సర్వీసు ను పరిగణనలోకి తీసుకోమని స్పష్టం చేయడం తో జిల్లాలో చాలామంది పూర్వ వీ.ఆర్.ఏ.లు,వీ.ఆర్.ఓ.లు జీ.పి.ఓ.పరీక్ష కు దూరమయ్యారని పూర్వ వీ.ఆర్.ఏ,వీ.ఆర్.ఓ.ల సంఘాల జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు. పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న వి.ఆర్.ఏ,వీ.ఆర్.ఓ.లలో చాలా మంది విద్యార్హత లేని కారణంగా జీ.పి.ఓ పరీక్ష కు దూరమయ్యారని,.పరీక్షల కు అర్హత కలిగి,హాజరవుతున్న అభ్యర్థులు ఎలాంటి ప్రశ్నలు అడుగుతారో..సిలబస్ ఏమిటో తెలియక నిజంగానే పరీక్ష ఎదుర్కొంటున్నారని ఆయన అసోసియేషన్ తరపున అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కొనసాగుతున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

జనగామ టౌన్, మే 24 ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు మూడవ రోజు ప్రశాంతంగా కొనసాగాయని డీఐఈవో కె.జితేందర్రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం మొదటి సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు మొత్తం 1762మంది విద్యార్థులకు గాను 86మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు కాగా, 1676మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండో సంవత్సరం విద్యార్థుల పరీక్షకు మొత్తం 570మంది విద్యార్థులకు గాను 34మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 536మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. శనివారం జరిగిన పరీక్షా కేంద్రాలలో ఫ్లయింగ్ స్క్వాడ్ జనగామ, స్టేషన్ఘన్పూర్ పరీక్ష కేంద్రాలను సందర్శించారని, డెక్ సభ్యులు కొడకండ్ల పరీక్ష కేంద్రాలను సందర్శించారన్నారు. డీఈసీ సభ్యులు జనగామలోని పరీక్ష కేంద్రంతోపాటు కొడకండ్ల లోని పరీక్ష కేంద్రాలు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి కె.జితేందర్రెడ్డి జనగామలోని పరీక్ష కేంద్రాలను సందర్శించినట్లు తెలియచేశారు.

## విద్యుత్‌లైన్ పరిశీలించిన విద్యుత్ అధికారులు

బచ్చన్నపేట, మే 24 ప్రభాతవార్త :

ఇళ్లపైగల విద్యుత్ తీగల ప్రమాదంతో యువకుడు మృతి చెందిన విషయంపై ట్రాన్స్కో అధికారులు బచ్చన్నపేట, గోపాల్ నగర్ ఇళ్లపై గల 11కేవీ విద్యుత్ లైన్ తీగలను జిల్లా ట్రాన్స్కో అధికారి వేణుగోపాల్, ఏఈ రాజకుమార్ విద్యుత్ సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాన్స్కో జిల్లా అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ బచ్చన్నపేట, గోపాల్నగర్లో గత 18ఏళ్ల క్రితం 11కేవీ విద్యుత్ లైన్ వేయడం జరిగిందని, అప్పుడు విద్యుత్ పోళ్ల వద్ద ఇల్లు నిర్మించలేదని, పొనాది ఉండేదన్నారు. అట్టి పొనాదిని కొందరు వదులుకొని ఇల్లు నిర్మించగా మరికొందరు కబ్జా చేసి తీగల కిందనే ఇల్లు నిర్మించారన్నారు. విద్యుత్ తీగల కింద ఇల్లు నిర్మించడంపై స్థానిక గ్రామపంచాయతీ పరిమిషన్ ఇవ్వడమే పెద్ద తప్పు అన్నారు. ప్రమాదం అని తెలిసి కూడా ఇల్లునిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్లను షిఫ్ట్ చేయాలంటే 29 విద్యుత్ పోళ్లు, లైన్ తీగలకు దాదాపు 10లక్షల ఖర్చు అవుతుందన్నారు. దీనిపై ఎస్టిమేట్ కాపీ ఇస్తామని ఎమ్మెల్యే లేదా ఎంపీ నిధులు సీడిఎఫ్ ఫండ్ నుండి చెల్లించినట్లయితే ప్రధానరహదారి గుండా విద్యుత్ లైను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు కాలనీవాసులు ఎంత తొందరగా షిఫ్ట్‌లైన్ కోసం డీడీ చెల్లించినట్లయితే అంత తొందరగా పనులు పూర్తిచేస్తామన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామ మాజీ ఎంపీటీసీ లక్కడి స్వామి రెడ్డి తల్లి అనుమవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి డిష్ జగన్ ఆరే రవి నక్క హరీష్ గుంటి రవి శేఖర్ మధు కరుణాకర్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## గోదాదేవి పద్మావతి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రం నిజామాబాదు రోడ్డులోని గోదా దేవి, పద్మావతి, సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్ఠ జరిగి 41 రోజులు గడిచిన, సందర్భం పురస్కరించుకొని ఈరోజు మండల పూజ జరిగింది. ఉదయం స్వామికి అభిషేకం, అలంకరణ, భజనలు, హోమం, అనంతరం అన్నదానంతో ఈనాటి కార్యక్రమాలు ముగిశాయని సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు యాంసాని మహేష్, భక్తులు, ట్రస్టు సభ్యులు, మాతలు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞతగా, అలాగే భారతదేశ ఐక్యత, దేశభక్తి సమైక్యతను ప్రజలకు చాటిచెప్పే ఉద్దేశంతో బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ శాస్త్రి విగ్రహం నుండి కొత్త బస్టాండ్ వరకు ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు మాట్లా డుతూ మన త్రివిధ దళాల ధైర్య సాహసాలు వెలకట్ట లేనివని, దేశానికి మనమి స్తున్న మద్ద తును తెలిపేలా కుల, మత, వర్గ భేదం లేకుండా ప్రతి ఒక్కరూ మూడు రంగుల జెండా చేతబూని పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు అని డాక్టర్ రఘు తెలిపారు. జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ భారత సైన్యం ప్రదర్శించిన ధైర్యసాహసాలు, దేశ రక్షణకు చేసిన సేవలను ప్రసంశించారు. యావత్ దేశ ప్రజలు సైన్యానికి కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాసన్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నరేందర్ రెడ్డి, కో-కన్వీనర్ గుంటుక సదాశివ్, బిజెపి జిల్లా నాయకులు చెట్లపల్లి మీనా, చింతల శ్రీకర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెళ్ల నవీన్, బిజెపి నాయకులు వెంకట్ రెడ్డి, ఐటీ సెల్ కో కన్వీనర్ మిట్టపెల్లి సాయి, సత్యనారాయణ గౌడ్, తోకుల సత్యనారాయణ, బొడ్ల నాగేష్, దేవరాజం, సుంకేటి విజయ్, కుడుకల రఘు, రాఘవరెడ్డి పన్నాల, తదితరులు పాల్గొన్నారు.





## ద్విచక్రవాహనాల బహిరంగ వేలం

మెట్ పల్లి, ప్రభాతవార్త:

మెటుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వివిధ నాటుసారా రవాణా కేసుల్లో పట్టుబడ్డ ద్విచక్రవాహనాల వేలం ఈనెల 26 వతేదీన జరుగునని ఎక్సైజ్ సిఐ వినోద్ రాథోడ్ శనివారం పత్రికాప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కరీంనగర్ వారి ఆదేశాల మేరకు వేలం నిర్వహించబడునని, వేలంలో పాల్గొనే వారు అదేరోజు మెటుపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం10:30 నుండి 11గంటల వరకు డిపాజిట్ చెల్లించి, పేరు నమోదు చేసుకోవాలని సిఐ తెలిపారు.

## బయోమైనింగ్ ద్వారా ఎరువు తయారీ

### మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలోని మున్సిపల్ పరిధిలో సేకరించిన చెత్త ను బయోమైనింగ్ చేసి ఎరువు తయారు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మోహన్ పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయోమైనింగ్ పనులను మున్సిపల్ కమిషనర్ మోహన్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బయో మైనింగ్ వర్క్ ని స్టార్ట్ చేయడం జరిగిందని, వార్డులలో ప్రజల నుండి సేకరించిన చెత్తతో బయోమైనింగ్ ద్వారా ఎరువు తయారు చేయడం జరుగుతుందని తెలిపినారు. ఈకార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు, ఏఈ తిరుపతి, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, బయోమైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ

మల్లాపూర్ ప్రభాత వార్త:

ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞతగా, అలాగే భారతదేశ ఐక్యత, దేశభక్తి మరియు సమైక్యతను ప్రజలకు చాటిచెప్పే ఉద్దేశంతో శనివారం రోజున మల్లాపూర్ కేంద్రం పాత బస్టాండ్ లోని భరతమాత విగ్రహం నుండి కొత్త బస్టాండ్ వరకు ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించచరూ...ఈ యాత్రలో మన త్రివిధ దళాల ధైర్య సాహసాలను స్మరిస్తూ, దేశానికి మనమి స్తున్న మద్దతును తెలిపేలా కుల మత వర్గ భేదం లేకుండా ప్రతి ఒక్కరూ మూడు రంగుల జెండా చేత బూని కులం, మత, వర్ణ, భేదం లేకుండా పెద్ద ఎత్తున పాల్గొని యాత్రను విజయవంతం చేశారు. మల్లాపూర్ మండలం బూత్ అధ్యక్షులు శక్తీ కేంద్రం ఇంచార్జి లు వివిధ మోర్చా అధ్యక్షులు మల్లాపూర్ బిజెపి మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఇన్చార్జి వడ్డేపల్లి శ్రీనివాసన్



గోవర్ధన్, రాధా శంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు .

## పొన్నం ప్రభాకర్ ఘన సన్మానం

మల్లాపూర్ ప్రభాతవార్త:



హైదరాబాద్ నగరంలోని పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇంటి వద్దవ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు గమ బిజురియు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి రవాణా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ శనివారం శనివారం కలవడం జరిగింది. మంత్రితో మాట్లాడుతూ మల్లాపూర్ మండల యొక్క వివిధ అభివృద్ధి పనుల గురించి మరియు రవాణా వ్యవస్థలోని మల్లాపూర్ మండల బస్సులు గురించి చర్చించడం జరిగింది. మంత్రి స్పందించి అన్నిటిని నెరవేరుస్తారని మాట ఇవ్వడం జరిగింది. దీనికి కోరుట్ల ఇన్చార్జి నర్సింగ్ రావు జలపతి రెడ్డి కృతజ్ఞత తెలపడం జరిగింది.

## ఘనంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్ ఆద్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెండా చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్‌లతో కలిసి ఆయన కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో పీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈసందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌కు ఫోన్ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ గౌడ్, బూతగడ్డ సంపత్, బండారి సునీల్ గౌడ్, ఫయాజ్, జయప్రకాష్, రేగుంట సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఎస్సైకి సన్మానాల వెల్లువ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :




ఇటీవల ఉత్తమ ఎస్ ఎచ్ ఓ గా రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా సన్మానం పొందిన ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సన్మానం చేసారు. రాష్ట్ర స్థాయిలో ఈ అవార్డు రావడం గర్వకారణమని ఆయన ను కొనియాడారు. తిమ్మాపూర్ సింగల్ విండో చైర్మన్ బాస శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సైని సాల్వాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఇబ్రహీంపట్నం ఏఎంసి చైర్మన్ బోడిగం రాజు వైస్ చైర్మన్ వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ నేల దేవేందర్ లు సన్మానించారు. డబ్బా మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, డబ్బా గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జాన శంకర్, గోపి రాజేందర్, గుండు రమేష్ లు ఎస్ఐని సాల్వాతో సన్మానించారు. కాంగ్రెస్ యువ నాయకులు దేశెట్టి జీవన్, పుప్పాల నాగేష్, ఇప్ప లింగారెడ్డి లు ఎస్ఐని సన్మానించారు. ఎస్సైని వివిధ సమయాల్లో వేరువేరుగా సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమాలలో సోమ ప్రభాకర్, ఆనంద్, పొనకంటి వెంకట్, వాల్గోట్ నరేష్, జనార్దన్, రమేష్, ,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణా నిరోదించాలని వినతి

మెట్ పల్లి, ప్రభాతవార్త:

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోవుల అక్రమ రవాణా నిరోదిం



చాలని పట్టణంలోని ఆర్డీవో, తహసీల్దార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాల్లో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాట్లాడుతూ.. గోరక్ష చట్టం అమలు చేయాలని, సకల దేవతల స్వరూపం గోమాత హిందువుల ఆరాధ్య దేవతగా పూజిస్తున్నాం అని, కొందరు వాటిని విచ్చలవిడిగా వధించి వ్యాపారం చేస్తున్నారని దీనిని వెంటనే నియంత్రించి, హిందువుల మనోభావాలు కాపాడాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వి హెచ్ పి ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం, నగర అధ్యక్షుడు అరిగేల సత్యనారాయణ, నగర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, నగర కార్యదర్శి వేములవాడ రాజశేఖర్, గో రక్షక్ ప్రముఖ్ బోండ్ల రమేష్, గొనె వినయ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో గల పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కెర లింబాద్రి, గోపు సురేష్, సురేష్, గుగ్గిల సురేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుగ్గిళ్ళ ప్రియాంక సురేష్ గౌడ్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గ



యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి, ముది రాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొలకెత్తిన ధాన్యం కొనుగోలు చేయాలని ఆందోళ

*గంభీరావుపేట, ప్రభాతవార్త*



:అకాల వర్షాలకు తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ రైతులు ఆందోళనకు దిగారు. శనివారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో మొలకెత్తిన ధాన్యంతో రైతులు ధర్నా చేసి బైఠాయించారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం తడిసి మొలకెత్తినవని మొలకెత్తిన ధాన్యంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసి మొలకెత్తిన ధాన్యం తక్షణం అధికారులు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ సమ్మేళనం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



జాతీయ మానవ హక్కుల కమిటీ ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. జిల్లా చైర్మన్ మిట్టపెల్లి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన వేములవాడలో జరిగిన సమావేశానికి తెలంగాణా రాష్ట్ర చైర్మన్ బద్దిపడిగె శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కమిటీ విధి విధానాల గూర్చి చైర్మన్ వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నాడి సత్యనారాయణ రెడ్డి, మండల చైర్మన్ కాసుపాక శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి పినికాశి మనోహర్, నారెడ్డి రాజశేఖర్, కాసుపాక బాబు,మీడియా కన్వీనర్ తిప్పారపు బ్రహ్మచారి పాల్గొన్నారు.

## వల్లంపట్లలో ఉచిత కంటి వైద్య శిబిరం


*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలములోని వల్లంపట్ల గ్రామములో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం జరుగనుంది.శ్రీ భవాని ఐ క్లినిక్ మరియు ఆప్టికల్ సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.వైద్య శిబిరంలో ఉచితంగా దగ్గర చూపు, దూరం చూపు, తలనొప్పి, మెడనొప్పి, మరియు మోతి బిందువు మొదలగు అన్ని కంటి పరీక్షలు చేస్తామని తెలిపారు. అవసరం ఉన్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. కావున గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని హాస్పిటల్ సిబ్బంది కోరారు.

## పిడుగుపాటుకు ఇల్లు పాక్షికంగా ధ్వంసం

*ప్రభాతవార్త ఎలిగేడు*

శుక్రవారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి వెలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన ఇరుగురాళ్ల లచ్చయ్య ఇంటిపై చలిపిడుగు పడి ఇంట్లో ఉన్న టీవీ మీటర్ కరెంటు మోటార్ బెడ్డు తో పాటు పలు వస్తువులు ధ్వంసమైనట్లు లచ్చయ్య తెలిపారు ప్రమాదవశాత్తు పిడుగు పడటంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురైన అయినారు పిడుగుపాటుకు గురైన లచ్చయ్య ఇంటిని ఆర్ఐ జయలక్ష్మి ్మ పరిశీలించి నష్టం అంచనా వేసి ఉన్నత అధికారులకు పంపిస్తామన్నారు



## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### ఇంచార్జి కార్యదర్శి వెన్నెల

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని కంచర్ల గ్రామంలో గడిచిన రెండు వారాలుగా గ్రామంలోని ఒడ్డెర కాలనిలో సుమారు 15 మంది జ్వరాలతో డెంగ్యూ వ్యాధిన బారిన పడి దవాఖానలో చేరడం జరిగిందని ఇంచార్జి పంచాయతీ సెక్రటరీ వెన్నెల తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నతధికారుల ఆదేశాల తో గ్రామంలో పారిశుధ్యం పనులు ముమ్మరం చేయడం జరుగుతుందని అన్నారు గ్రామ ప్రజలు ఎప్పటికప్పుడు తమ ఇండ్ల చుట్టు చెత్త ఉండకుండా చూసుకోవాలని మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు గ్రామంలో పరిసరాల శుభ్రతాను కూడా తమ వంతుగా పాటిస్తూ వైద్య సిబ్బంది సూచనలు పాటించాలని అన్నారు ఆరోగ్యం కాపాడుకోవడం తమ వ్యక్తిగత బాధ్యతగా చూసుకోవాలని అన్నారు గ్రామంలో రోడ్లపై మురికి నీరు నిల్వ ఉండటం,డ్రైనేజిలు, దోమలు గుమిగుడే చోట బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరుగుతుందాని, గ్రామ పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని పంచాయతీ కార్యదర్శి వెన్నెల తెలియజేశారు

## బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పుడు ఒకటేనని, గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



బిజెపి బీఆర్ఎస్ ఎప్పుడు ఒకటేనని గల్లీలో కుస్తీ పడుతూ ఢిల్లీలో దోస్తీ పడతారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కేకే మాట్లాడుతూ కేసీఆర్ కు నోటీసులు రాగానే కవిత కేసీఆర్ కు రాసిన లేఖ లీక్ అయిందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఉత్తరం పేరుతో రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపారని, కుటుంబ కలహాలను కప్పిపుచ్చడానికి కేసీఆర్ కు కవిత రాసిన లేఖను లీక్ చేసి డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అవకతవకలు జరిగాయని నిర్ధారించే కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన కమిషన్ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ లకు నోటీసులు పంపినట్లు స్పష్టం చేశారు. చట్టానికి ఎవరూ చుట్టాలు కాదని, తప్పు చేయలేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత కేసీఆర్, హరీష్ రావు, ఈటల రాజేందర్ లపై ఉందన్నారు.బీఆర్ఎస్ నేతలు చేసిన అవినీతి, అక్రమాలు బయట పడుతుంటే ఆ పార్టీ పునాదులు కదులుతున్నాయని, కెసీఆర్ ఎలాంటి అవినీతి, అక్రమాలు చేయలేదని ప్రజలు నమ్మితే మళ్ళీ అధికారం కట్టబెట్టేవారని గుర్తు చేశారు. వరద నీటితోనే ప్రాజెక్టులన్నీ నిండాయని కాలేశ్వరం ప్రాజెక్టుతో నిండా లేవన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కాంగ్రెస్ వాళ్లే బాంబులు పెట్టి పేల్చి ఉంటారని కేటీఆర్ మాట్లాడాడని, అప్పుడు ఎవరి ప్రభుత్వం అధికారంలో ఉందో కేటీఆర్ ఆత్మవిమర్శన చేసుకోవాలన్నారు. ప్రజా ధారణ బీఆర్ఎస్ పార్టీ వెళ్లిపోయిందని, మళ్లీ ఆ స్థానాన్ని ఆ పార్టీ నేతలు సంపాదించలేరని విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప , ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మడుపు శ్రీదేవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## ఆర్మీ సోల్జర్ వినోద్ నాయక్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు

### బానోత్ పద్మ సేవ్య నాయక్ మాజీ ఎంపిటిసి

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



భారత్‌పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమైన సమయంలో మొన్నటి వరకు ఆపరేషన్ సిందూర్ లో భాగంగా దేశభద్రత ప్రజల రాక్షణే ద్యేయంగా సరిహద్దుల్లో నియంత్రణ రేఖ వద్ద పోరాడుతూన్న రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం ఉమ్మడి వన్పల్లి శాంతి నగర్ గ్రామానికి చెందిన ఆర్మీ సోల్జర్ గూగులోత్ వినోద్ నాయక్ పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వన్ పల్లి మాజీ ఎంపిటిసి బానోతు పద్మ సేవ్యా నాయక్ ఆర్మీ సోల్జర్ గుగులోతు వినోద్ నాయక్ కు పార్టీలకు అతితంగా ప్రజాప్రతినిధులు నాయకులు వీర్నపల్లి మండల ప్రజలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల వితరణ

*వీర్నపల్లి ప్రభాత వార్త*



:రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని జవహర్లాల్ నాయక్ గ్రామంలో భూక్యా భారతి అనే మహిళ ఇటివల అనారోగ్యనికి గురైన భూక్యా భారతికి గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా మోహన్ అధ్వర్యంలో 52500/ విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణేష్, తిరుపతి, దేవేందర్, రాంరెడ్డి, రవి, హేమాజి తదితరుల పాల్గొన్నారు.

## పాలిసెట్ లో జ్ఞాన దీప్ విద్యార్థుల ప్రతిభ

*....ఎల్లారెడ్డిపేట మే 24,ప్రభాత వార్త*



పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష లో జ్ఞాన దీప్ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామం లోని జ్ఞాన దీప్ హై స్కూల్ విద్యార్థులు శుక్రవారం విడుదలైన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో సి హెచ్ సాత్విక్ రెడ్డి స్టేట్ 3586,జె. స్నేహిత్ చరణ్ 9346 స్టేట్ ర్యాంక్ సాధించినట్లు పాఠశాల చైర్మన్ మిట్టపల్లి లక్షి ్మనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రుల ను కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు

## వాహన దారులకు ఇబ్బంది కలుగకుండా గుంతల పూడ్చివేత

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

మండల కేంద్రంలోని ఎస్సార్ పెట్రోల్ బంక్ వద్ద గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి రోడ్డు పై గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులకు వాహన దారుల రాకపోకలకు ఇబ్బందిగా ఉండటంతో మొరం పోయించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,వీర్నపల్లి గ్రామశాఖ అధ్యక్షులు, ఏ ఎం సి డైరెక్టర్ పెదతానపెల్లి చంద్రమోళి ప్రయాణికులకు పాదాచారులకు ఇబ్బంది కలుగకుండా మట్టితో రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్చినట్టు తెలియజేశారు



# గడ్డం కుటుంబాన్ని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

**పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తూ, కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు**

**మంత్రి శ్రీధర్ బాబు పై విమర్శలు చేయడం గడ్డం కుటుంబరాజకీయ పతనానికి నిదర్శనం**

**ఐ ఎన్ టి యు సి నేతలుకాంపెల్లి సమ్మయ్య, వడ్డేపల్లి దాస్.......**

గోదావరిఖని,ప్రభాతవార్త:........

గడ్డం కుటుంబాన్ని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఐ ఎన్ టి యు సి నేతలుకాంపెల్లి సమ్మయ్య, వడ్డేపల్లి దాస్ డిమాండ్ చేశారు.స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన వారు.. మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో గత నాలుగు దశాబ్దాలుగా రాజకీయ చక్రం తిప్పినట్లు చెప్పుకునే గడ్డం కుటుంబం, పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తూ కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టిస్తూ, కాంగ్రెస్ పార్టీకి హాని కలిగించే విధంగా వ్యవహరిస్తుండటం తీవ్రంగా ఖండించదగిన విషయమని అన్నారు. ఒకవైపు అజాత శత్రువుగా పేరుగాంచిన, గొప్ప ప్రజానేత అయిన మా మంత్రి శ్రీధర్ బాబు పై విమర్శలు చేయడం గడ్డం కుటుంబం రాజకీయ పతనానికి నిదర్శనమని నేతలు అభిప్రాయపడ్డారు. తమ రాజకీయ జీవితాన్ని పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి అంకితమిచ్చిన శ్రీధర్ బాబు ,కులాలు, వర్గాలతో సంబంధం లేకుండా అనేక మంది యువతకు నాయకత్వాన్ని అందిస్తూ గ్రామస్థాయి నుంచి పట్టణ అభివృద్ధి వరకు అనేక ఘన విజయాలను సాధించారన్నారు.ఇటీవల అగ్రనాయకులు రాహుల్ గాంధీ , మల్లికార్జున్ ఖర్గే తీసుకున్న ఎస్ సి వర్గీకరణ నిర్ణయాన్ని స్వాగతించాల్సిన సమయంలో, పార్టీకి చిత్తశుద్ధితో పనిచేయాల్సిన వారు పార్టీ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనడం బాధాకరమని,దీనివల్ల పార్టీకి అపఖ్యాతి వస్తున్నదని వారిని వెంటనే పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.గతంలో అనేక పార్టీలు మార్చిన గడ్డం కుటుంబంపై ప్రస్తుతం తమ పార్టీ కార్యకర్తలకే నమ్మకం లేకుండా పోయిందని , "ఇంకా ఎప్పుడు పార్టీ మారుతారో?" అన్న అనుమానాలు వ్యక్తం చేశారు."పెద్ద పారిశ్రామికవేత్త" లుగా తమను తాము చెప్పుకునే గడ్డం కుటుంబం దేశవ్యాప్తంగా 12 తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నా, వారు ప్రాతినిధ్యం వహించిన పెద్దపల్లి పార్లమెంట్ లో ఒక్కటైనా పరిశ్రమ స్థాపించకపోవడం విస్మయకర మని ,స్థానిక యువతకు ఒక్క ఉద్యోగాన్నైనా కల్పించారా అన్న ప్రశ్నకు సమాధానం చేపాలని డిమాండ్ చేశారు .వాస్తవంగా వారి సంస్థకు పటాంచెరు (తెలంగాణ), అరక్కోనం (తమిళనాడు), పుణే (మహారాష్ట్ర), మిడ్నాపూర్ (పశ్చిమ బెంగాల్), రాయ్ బరేలీ (ఉత్తరప్రదేశ్), సంభల్‌పూర్ (ఛత్తీస్‌గఢ్, ఒడిశా), మిర్యాలగూడ (ఆంధ్రప్రదేశ్), జా...జ...ర్ (హర్యానా), తుమకూరు (కర్ణాటక), జైపూర్ (రాజస్థాన్) లాంటి ప్రాంతాల్లో తయారీ కేంద్రాలున్నప్పటికీ పెద్దపల్లిలో మాత్రం కనీస పరిశ్రమ స్థాపించకపోవడం లో మర్మం ఏంటో ఇక్కడ యువత కి చేపాలని అన్నారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకొని పార్టీ నిబంధనలను ఉల్లంఘిస్తున్న గడ్డం కుటుంబాన్ని తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, తద్వారా పార్టీ శ్రేణుల్లో ఉన్న నిబద్ధత గల కార్యకర్తల విశ్వాసాన్ని నిలబెట్టాలని... నాయకులు విజ్ఞప్తి చేశారు.ఇలాంటి వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయాలను వాడే ధోరణిని నిరుత్సాహపరిచేలా పార్టీ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ సదానందం, రిజినల్ జనరల్ సెక్రటరీ టైసన్ శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, మందమర్రి వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య, నాయకులు లాగిశెట్టి ఆంజనేయులు, నయీం, వెంకటేశ్వర్లు, కంకణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ క్రమశిక్షణకు



మారుపేరని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని నిలబడ్డారని కొనియాడారు. ఆయన విద్యార్థి దశ నుండి వివిధ పదవులలో పనిచేస్తూ అనేక సమస్యలపై పోరాటాలు చేశారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డికి అండగా నిలిచి పార్టీని సమన్వయం చేస్తూ అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. మహేష్ కుమార్ గౌడ్ చేసిన సేవలను గుర్తించిన ఏఐసిసి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను అప్పగించిందని, 42 శాతం బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అత్యధిక సీట్లు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త మహేష్ కుమార్ గౌడ్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాలసాని రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనగాని శివకృష్ణ, కృష్ణమూర్తి, ఇల్లంతకుంట దేవాలయ కమిటీ డైరెక్టర్ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ కెత్తే రవి, సీనియర్ నాయకులు పరశురాములు, భాషబోయిన రమేష్, కొండపాక మనీష్, కొండ తిరుపతి, మాట్ల రాజేష్, కొలుగురి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవా సమితిని సంప్రదించండి

**మంచి ఆలోచనలతో క్రమశిక్షణ, నీతి , నిజాయితీతో సకాలంలో పనులు పూర్తి చేయాలి**

**అడిషనల్ సెషన్స్ జడ్జి టి. శ్రీనివాస రావు**

గోదావరిఖని ,ప్రభాతవార్త: ....

.ఉచిత న్యాయ సేవలు అందుకోవడానికి పేద ప్రజలు మండల న్యాయ సేవ సమితిని సంప్రదించాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ , డిస్ట్రిక్ట్ !! అడిషనల్ సెషన్స్ జడ్జి టి. శ్రీనివాస రావు సూచించారు. మండల న్యాయ సేవ సమితి ఆద్వర్యంలో శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ వరకట్న దురాచారం రూపుమాపడానికి , భ్రూణ హత్యలు అరికట్టడానికి , అవినీతి నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు తప్పు దారిలో పోకుండా ఉండేందుకు వారిలో జ్ఞానం పెంపొందడానికి విద్యా బుద్దులు నేర్పించాలని అన్నారు. క్షణికావేశంలోనే ఎక్కువ శాతం నేరాలు జరుగుతున్నాయని అన్నారు. నేరాలు జరగకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తమ భావోద్వేగాలను , ఆవేశాలను నియంత్రించుకోవాలని అన్నారు. ఆలోచన అనేది మనిషికి దేవుడిచ్చిన వరమని అన్నారు. మంచి ఆలోచనలతో క్రమశిక్షణ, నీతి , నిజాయితీతో సకాలంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. సంపాదించిన ఆస్తులు శాశ్వతం కావని సంపాదించుకున్న పేరు మాత్రమే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అలెగ్జాండర్ , ఆల్ఫ్రెడ్ నోబెల్ ఉదంతాలు నిరూపించాయని అన్నారు. మానవ సేవయే మాధవ సేవ అనుకొని సాధ్యమైనంత వరకు అవసరం ఉన్న వారికి , ఆపదలో ఉన్న వారికి సహాయం అందించాలని అన్నారు. అలాగే సమాజ హితం కోసం అవసరమైన పక్షంలో ఎక్కువ సమయం కేటాయించి సిబ్బంది పని చేయాలని అన్నారు . ఎక్కువ సంఖ్యలో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేందుకు తాను లీవులు ఎక్కువగా వాడుకోవడం లేదని అన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో మున్సిపల్ కార్మికులు అందించిన సేవలను ప్రశంసించారు. న్యాయవాది జీవన్ గ్లోరీ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ వాడుతున్న పిల్లలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా తల్లిదండ్రులు ఒక కన్నేసి ఉంచాలని అన్నారు. ఈ సదస్సులో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , న్యాయవాదులు గుడికందుల భూమయ్య ,గోలి తిరుపతి రావు , ఆర్ ఓ ఆంజనేయులు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా సి ఓ లు , ఆర్ పి లు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత ఆధ్వర్యంలో ఇంక్వాస్ అసెస్‌మెంట్ లో భాగంగా జిల్లా ఇన్క్వాస్ టీం సభ్యులు బోయినిపల్లి



మండలంలోని కొదురుపాక, విలాసాగర్, బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కాగా రోగులకు అందించే సేవలు, బయటి రోగులకు అందించే సేవలు, కూర్చునేందుకు వీలుగా అందుబాటులో 15:44:36 కుర్చీలు, మందుల నాణ్యత పై, ఇన్ పేషెంట్ గా అందించే సేవలో భాగంగా బెడ్స్, బాత్రూం, ప్రసవాల సేవలందించే వస్తువుల నాణ్యత, ఆసుపత్రి బిల్డింగ్ నిర్మాణం, పరిసరాల పరిశుభ్రత నాణ్యత ప్రమాణాలపై ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ సంపత్ కుమార్, డిపిఓ రాజేందర్, ఇంక్వాస్ అధికారి సాయి, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చి రొట్టె విత్తనాలతో భూసారం పెరుగుతుంది.

ధర్మపురి,ప్రభాతవార్త.

రైతులు పచ్చి రొట్టె విత్తనాలను సాగు చేయాలని, దాంతో భూసారం పెరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జీలుగ బస్తాలను రైతులకు శనివారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ రైతులు ఆధునీకరణ పద్ధతిలో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడి లభిస్తుందని, అందుకు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని పేర్కొన్నారు. జీలుగ బస్తాలు అవసరం ఉన్న రైతులు పట్టా పాస్ బుక్ తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు సంగ నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంగటనబట్ల దినేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల్లో ఆయిల్ ఫామ్ కు ప్రాధాన్యత నివ్వాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని,సాగులో ఆయిల్ ఫామ్ కు ప్రాధాన్యత నివ్వాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. లోహియా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై "బంగారు రైతు" అవగాహన కార్యక్రమాన్ని కరీంనగర్ లోని కె.ఎస్.ఎల్ గార్డెన్ లో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూ కేవలం వరి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉండే పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సీజన్లో వరి వేస్తే మరో సీజన్లో ప్రత్యామ్నాయ పంట వేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలలో ఆయిల్ ఫాం సాగు ప్రయోజనకరమైనదని తెలిపారు. ఈ పంటలో అంతర పంట కూడా సాగు చేయవచ్చని అన్నారు. మూడు సంవత్సరాల పాటు కష్టపడితే 30 సంవత్సరాల నికర ఆదాయం ఈ పంట ద్వారా చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకు గాను ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఎకరానికి 22,500 రూపాయల సబ్సిడీని బిందు సేద్యం కోసం సబ్సిడీ అందిస్తోందని వివరించారు. జిల్లాలో కేవలం 320 మంది రైతులు మాత్రమే 1200 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారని అన్నారు. ఈ సాగు విస్తీర్ణాన్ని ఈ ఏడాది 3000 ఎకరాల వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయిల్ ఫామ్ ద్వారా రైతులు లాభాలను అర్జించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి , లోహియా సంస్థ సీఈవో సిద్ధాంత్ లోహియా, ప్రతీక్ పట్నాయక్ పాల్గొన్నారు.



## ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ

**నూతనంగా చేరబోవు విద్యార్థులకు ఆంగ్ల బోధన మెలుకువలు**

**మండల విద్యాధికారి, వి పావని**

చిగురుమామిడి, (ప్రభాత వార్త) :

రాష్ట్ర సంచాలకులు, జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశాల మేరకు చిగురుమామిడి మండల పరిధిలోని 21 ప్రాథమిక, 04 ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం, ఎస్జీటి, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటి ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అయిదు రోజుల పాటు వృత్యంతర శిక్షణ ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి వి పావని తెలిపారు. వీరు మాట్లాడుతూ శిక్షణ లో భాగంగా ఈ నెల 20 నుండి 24వ వరకు ఐదు రోజుల పాటు ముల్కనూర్ మోడల్ స్కూల్ నందు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందన్నారు. ఈ శిక్షణ లో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థుల తో బాటుగా నూతనంగా చేరబోవు విద్యార్థుల కోసం ఎంఆర్పీ లచే కెపాసిటి బిల్డింగ్ అంశం ఆంగ్ల బోధనతో బాటు తెలుగు, ఇంగ్లీష్, గణితం తదితర సబ్జెక్ట్ లపై ఉపాధ్యాయులకు ప్రత్యేక బోధన మెలుకువలు శిక్షణ ద్వారా అందించినట్లు వారు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న ఉపాధ్యాయులను ఎంఆర్పీ లను సన్మానించారు. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి సహకారం అందించిన ఉపాధ్యాయులకు, సిఆర్పీ లకు, సహకరించిన సిబ్బందికి మండల విద్యాధికారి వి పావని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీలు శివరాం, కిరణ్, ఆంజనేయులు, మంగ, లావణ్య, రేచల్, కళ్యాణ్ లు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు విద్యా బోధనలో మెలకువలు నేర్చుకోవాలి..

**జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు..**

మానకొండూర్, (ప్రభాతవార్త) :

ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనలో మెలకువలు నేర్చుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు అన్నారు. మండలంలో ఐదు రోజులుగా కొనసాగుతున్న కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం లో భాగంగా శనివారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఓ జనార్దన్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా విద్యాబోధన నేర్పించాలన్నారు. అనంతరం ఎక్సైజ్ ఎస్సై లు భారతి, శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులు విద్యా బోధనలను నేర్చుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ముఖ్య అతిథులకు ఎంఈఓ మధుసూదనాచారి ఆధ్వర్యంలో సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్, ఉపాధ్యాయులు, ఆర్పీలు, సీఆర్పీలు, మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు



## జై బాపు,జై భీమ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి...

మానకొండూర్,(ప్రభాతవార్త) :

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సమవిధన్ అభియాన్ కార్యక్రమం హైదరాబాద్ లోని చార్మినార్ నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ స్థానిక ఇంచార్జ్ మజీబుల్ల షరీఫ్ తో కలిసి మానకొండూరు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆరెపల్లి మోహన్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ.. .కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహత్మ గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి గొప్ప నేతలు దేశానికి వారు అందించిన సేవలను జై బాపు, జై భీమ్, జై సమవిధన్ అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి ప్రభుత్వం తీసుకెళ్లడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నట్లు తెలిపారు.




# కరీంనగర్ వార్త

## ముగిసిన యువ వికాస దరఖాస్తుల పరిశీలన

చిగురుమామిడి, (ప్రభాత వార్త):

శుక్ర, శనివారాల్లో రెండు రోజుల పాటు చిగురుమామిడి మండలం లోని పదిహేడు గ్రామాలకు చెందిన యువ వికాసం దరఖాస్తులు చేసుకున్న



అర్జీదారుల పత్రాల పరిశీలన జరిగినట్లు ఎంపీడీఓ బాసం మధుసూదన్ తెలిపారు. వీరు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ధ్రువీకరణ పత్రాల పరిశీలన లో భాగంగా మండలంలోని 17 గ్రామాల నుండి సుమారు 2,644 మంది అభ్యర్థులు హాజరై తమ తమ ధ్రువీకరణ పత్రాలు వెరిఫై చేయించుకున్నారని ఎంపీడీఓ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీఓ బి రాజశేఖర్ రెడ్డి, మండల సూపరింటెండెంట్ ఎండీ ఖాజామొయినుద్దీన్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ వేదికగా ముగిసిన ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్

కరీంనగర్ రూరల్, (ప్రభాతవార్త):

ఉపాధ్యాయులు సమాజాభివృద్ధికి మూలమని,వారి పాత్ర విశిష్టమైనదని జిల్లా విద్యాధికారి జనార్ధన రావు అన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, కోర్స్ సమన్వయకర్త అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి ,ఇతర ప్రతినిధులతో కలిసి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో గత ఐదు రోజులుగా అట్టహాసంగా కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం రెండో దశ ముగింపు కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర విడదీయలేదని, అభివృద్ధికి నాంది అని కొనియాడుతూ ఉపాధ్యాయులు నేటి సమాజంలో వెలువడుతున్న పలు మార్పులకనుగుణంగా విషయాలను ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవాలని తెలిపారు. నూతన పద్ధతులను అవలంబిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని చెప్పారు.ఉపాధ్యాయులందరూ ఉత్తమమైన వారని అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న పలు అనుభవాలను, వృత్తిలో సక్రమంగా అమలు పరచడమే కాకుండా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు.కరీంనగర్ జిల్లాలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతున్నదని ఇది చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు.అదే విధంగా మొదటి దశకు,రెండో దశకు అన్ని రకాలుగా సౌకర్యాలను కల్పించి ఉపాధ్యాయుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల విద్యాధికారులు, ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.



## హుజురాబాద్ టౌన్ సిఐ పై మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

తనను బెదిరించి, ఇబ్బందుల పాలు చేస్తున్నాడని ఆరోపిస్తూ హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ పై హైదరాబాద్ లో మానవ హక్కుల కమిషన్ లో శనివారం ఫిర్యాదు చేసినట్లు హుజురాబాద్ పట్టణానికి చెందిన కొలిపాక రమేష్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం... పట్టణంలో సర్వే నెంబర్ 23 లో 14 గుంటలు, సర్వే నెంబర్ 22 లో 13 గుంటల భూమి కలదు. ఈ 13 గుంటలలో గతంలోనే ఆవుల నివాసానికై షెడ్డు వేసుకున్నాడు. అయితే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని షెడ్డుకు మరమ్మత్తులు చేసి కొంత వెడల్పు చేయడానికి ఈ నెల 20న పనిచేస్తుండగా పంజాల సమ్మయ్య, పంజాల సరోజనలు మా ఇంటికి వచ్చి అసభ్యంగా తిడుతూ కొట్టడానికి ప్రయత్నించగా పోలీసులకు ఈ విషయం ఫిర్యాదు చేయగా సిఐ కరుణాకర్ పట్టించుకోకుండా సమ్మయ్యతో పంచా యతి చేసుకోవాలని, పోలీస్ స్టేషన్ లో నన్ను నిలబెట్టి ఇబ్బందుల పాలు చేశాడని అన్నారు. న్యాయస్థాన తీర్పులను పట్టించుకోకుండా తనను ఇబ్బం దుల పాలు చేసిన సిఐపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కొత్తూరు రమేష్ ఉన్నారు.



## కరపత్రాల ఆవిష్కరణ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 28న హన్మకొండలో విశ్వకర్మల సంఘం ఆధ్వర్యంలో జరిగే అభినందన సభ కరపత్రాన్ని శనివారం హుజురాబాద్ పట్టణంలో విశ్వకర్మ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



విశ్వకర్మలకు ఎల్టి 4వ కేటగిరీ 10 హెచ్పి నుండి 25 హెచ్పి వరకు పెంచినందుకు సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి, ఎలక్ట్రిసిటి చైర్మన్ లకు అభినందన సభ కలదని అన్నారు. అభినందన సభకు విశ్వకర్మలు పెద్ద ఎత్తున వచ్చి అభినందన సభ సమావేశంను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వద్లూరు విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్, నందగిరి శ్రీనివాస్, బాణాల వివేకానంద, రాంపల్లి బిక్షపతి, చల్లూరి రఘు, రావుల బిక్షపతి, పంచకోటి సత్యం, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి సూపరిండెంట్ నారాయణ రెడ్డి కి సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నూతన సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డిని శనివారం వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. నూతన సూపరిండెంట్ వల్ల ఆసుపత్రి బాగుపడి ప్రజలకు ఉపయోగపడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నాయకులు డాక్టర్ రామలింగా రెడ్డి, పివి సేవా సమితి అధ్యక్షుడు తూము వెంకట రెడ్డి, బిజెపి నాయకులు మాసాడి ముత్యంరావు, అలయన్స్ అధ్యక్షుడు బి. మనోజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి టి. మాధవ రావు, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, ఉపాధ్యాయుడు కె. సాధానందం, ఎం. గౌరి శంకర్, వేల్పుల ప్రభాకర్, కాసర్ల శ్రీహరి, ముక్కెర కన్నయ్య పాల్గొన్నారు.



## ఘనంగా పిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ 60 వ జన్మదిన వేడుకలు శనివారం మండల కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, చిన్నాల ఐలయ్య లు మాట్లాడుతూ మహేష్ గౌడ్ రాబోయే కాలంలో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సునీల్, ఆలయ ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, నేతలు తిరుపతి రెడ్డి, వోరెం శ్రీనివాస్, పైడి కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బార్లను తలపిస్తున్న మద్యం సిట్టింగులు....

### మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు.....

### ప్రభుత్వ ఆదాయానికి గండి...

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలో మద్యం దుకాణాల ప్రక్కనే మద్యం సిట్టింగులు బార్లను తలపిస్తున్న అధికారులు పట్టించుకోకుండా పోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పదుతుందని మండల ప్రజలు అంటున్నారు. గత సంవత్సరం వీణవంక మండలానికి నాలుగు దుకాణాలు మంజూరయ్యాయి. ఆ షాపులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ అధికారులు వీణవంక మండల కేంద్రంలో రెండు, చల్లూరు గ్రామంలో రెండు దుకాణా లకు వేలం పాట వేయగా వీణవంకలో దుర్గ, నల్ల పోచమ్మ, చల్లూరులో శాంతి, మరో షాపును పేర్లతో యజమానులు దక్కించుకున్నారు. సదరు యజ మానులు సిట్టింగు కోసం పర్మింట్ తీసుకొంటే ఒక బెంచ్, కుర్చీ ద్వారానే మద్యం ప్రియులు మద్యం సేవించవల్సి ఉండగా, దీనికి విరుద్ధంగా బార్ల ను తలపించే విధంగా దుకాణాల వెనుక భాగంలో సిట్టింగులు యజమానులు కొన సాగిస్తుండడముతో ప్రభుత్వ ఆదాయానికి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందంటున్నారు. మద్యం దుకాణాలను పర్యవే క్షించే ఎక్సైజ్, టాస్క్ఫోర్స్ అధికారులు నెల నెల మామూళ్ల దండుకుని చూసి చూడనట్లు వ్యవహరించడంతో షాప్ యజమానుల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుందని, ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, మండల ప్రజలు కోరు తున్నారు. దీని పై స్థానిక ఎక్సైజ్ సిఐ ని వివరణ కోరగా స్పందించ లేదు.



## స్పందన అనాధాశ్రమంలో టిపిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గల స్పందన అనాధాశ్రమంలో టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను వావిలాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వానరాశి జాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, ఎగ్గెటి సదానందం, సాంబశివరెడ్డి, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## ఎసిపి మాధవిని సత్కరించిన సామాజిక కార్యకర్త శ్రీకాంత్..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ ఎసిపిగా బాధ్యతలు చేపట్టిన వాసంశెట్టి మాధవిని శాసనమండలి అభ్యర్థి, సామాజిక కార్యకర్త



సిలివేరు శ్రీకాంత్, శానగొండ సంపత్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ఫ్రెండ్లీ పోలీస్కు తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. గంజాయి ఏరులై పారుతుందని, విద్యార్థులు గంజాయి మత్తులో పడి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, గంజాయి వద్దు.. చదువు ముద్దు అనే నినాదంతో ముందుకు పోయేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎసిపి మాధవిని వారు కోరారు. రాజకీయ పరంగా, తక్షణమే స్పందించిన ఎసిపి మాదవి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## ఘనంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర మహేష్ కుమార్.. జన్మదిన వేడుకులు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఘనంగా జరుపుకున్నారు. శనివారం నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ఏడోవ గ్యారెంటీ ప్రజాపాలనపై పనిచేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎంఆర్ఎఫ్ చెక్కులు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు, రైతు రుణమాఫీ అమలు చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీని ముందుండి నడిపే వ్యక్తి మహేష్ కుమార్గౌడ్ అని వారు స్పష్టం చేసారు. ఇటువంటి పదువులు మరెన్నో అదిరోహించి, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించాలని వారు కోరారు. అనంతరం కేకు కట్ చేసి అందరికి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కార్యదర్శి సాయిని రవి, టిపిసిసి సభ్యులు కర్ర భగవాన్ రెడ్డి, హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్య, బొంగోన్ని వీరన్న, మారపెల్లి భిక్షపతి, దిడ్డి రామోహ్మాన్, పిట్టల రమేష్, శ్రీహరి, పాతకాల అనిల్, పంజాల అజయ్, మహేందర్, నాగేంద్ర, పూదరి రేణుక శివకుమార్, శ్రీను, రవి, రమేష్లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**వామపక్ష భావజాలాన్నీ అంతం చేయడం ఎవరి తరం కాదు**

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో పార్టీని మరింత బలమైన రాజకీయ శక్తిగా ముందుకు తీసుకెళ్తామని, వామపక్ష భావజాలాన్నీ అంతం చేయడం ఎవరి తరం కాదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గోదావరిఖని భాస్కరరావు భవన్లో శనివారం సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ దేశం లో అధి కారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మావోయిస్ట్ నేతలను ఎన్కౌంటర్ పేరుతో చంపుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతూ ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని ఆరోపించారు. మావోయిస్ట్ పార్టీ ప్రభుత్వంతో శాంతి చర్చలు జరుపుతామని ఆయుధాలను పక్కన పెట్టి కాల్పుల విరమణ ప్రకటించిన తరువాత నక్స లైట్ల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం హేయమైన చర్య అని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేయడం లో విఫలమైన కేంద్ర ప్రభుత్వం ప్రజల దృష్టి మరల్చడానికే ఆపరేషన్ కగార్ ను చేపట్టిందని తెలిపారు. అలాగే సిపిఐ జాతీయ మహాసభలు సెప్టెంబర్ లో చండీఘర్ లో, తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఆగస్టు లో మేడ్చల్ జిల్లాలో జరుగన్నాయని, ఆలోపు శాఖ, పట్టణ, మండల జిల్లా మహాసభలు పూర్తి చేయాలని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందంలు మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గోసిక మోహన్, జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.కనకరాజ్ , తాళ్ళ పెల్లి మల్లయ్య, కొడం స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాత్రికేయ మిత్రులతో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు తాళ్ళ పెల్లి లక్ష్మణ్, మర్కా పూరి సూర్య, రేణుకుంట్ల ప్రీతం, శనిగరపు చంద్రశేఖర్, అబ్దుల్ కరీం, తాళ్ళ పెల్లి సురేందర్, మాతంగి సాగర్ పాల్గొన్నారు.

# అధిక ఫీజులు చేస్తే విద్యాసంస్థలను సీజ్ చేయాలి

**ప్రభుత్వ విద్యాసంస్థల్ని అభివృధి చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంవత్సరం జూన్ 12 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగం పై సమీక్ష చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే ఆ విద్యాసంస్థల్ని సీజ్ చేసే చట్టం తేవాలని, రాష్ట్రంలో 12 ప్రభుత్వ గురుకుల ఇంటర్ కళాశాలలను మూసి వేయకుండా ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని,పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేసి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక గోదావరిఖని లోని భాస్కర్ రావుభవన్ లో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మణికంఠరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సంవత్సరం మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగంపై సమీక్ష చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, విద్యారంగం గాడి తప్పిందని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు లేవని, పాఠశాల కళాశాలలో యూనివర్సిటీలలో టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, గురుకులాలు మోడల్ స్కూల్లో కేజీబీవీ లలో నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి చేయాలని, విద్యార్థులు లేరని సాకుతో ప్రభుత్వం 12ఎస్సి గురుకుల ఇంటర్ కళాశాలలను మూసివేసే నిర్ణయాన్ని మార్చుకోవాలని, గురుకుల ఇంటర్ కళాశాలల మూసివేత వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం అన్ని రకాల ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి కృషి చేయాలని, రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తే ఆ పాఠశాల,కళాశాలల గుర్తింపు రద్దు చేసే విధంగా కఠిన చట్టం తేవాలని, ప్రతి ప్రైవేట్ విద్యాసంస్థ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో ఆ విద్యాసంస్థల ముందు ధర్నాలు చేస్తామని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిల విడుదల పై ఇచ్చిన మాట తప్పుతున్నారని,అన్ని రకాల బకాయిలను విడుదల చేస్తున్న ప్రభుత్వం విద్యార్థుల చదువులకు నిధులు విడుదల చేయకుండా జాప్యం చేయడం సరికాదని, వెంటనే ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకున్న నేపథ్యంలో అన్ని విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులను ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వం పెంచవద్దని బి కేటగిరి సీట్లను లక్షల రూపాయలకు అమ్ముతున్న కళాశాలలను బ్లాక్ లిస్టులో పెట్టాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రామగుండం నగర అధ్యక్షులు మాతంగి సాగర్, ధనాల ఉదయ్, ఎల్కపల్లి వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.




# ఆర్థిక సహాయం అందించిన కొలుముల దామోదర్ ఫౌండేషన్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన పైండ్ల భూమయ్య కుమారుడు పైండ్ల మహేష్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని పలు ఆసుపత్రులలో వైద్యం కోసం తిరుగుతూ భారీగా డబ్బులు ఖర్చు కాగా మరింత మెరుగైన చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కొత్తూరు గ్రామానికి చెందిన కొలు ముల దామోదర్ (ఎన్నారై కెనడా) దృష్టికి తీసుకెళ్లి వీరి ఆర్థిక పరిస్థితి వివరించి సాయం చేయాలని కోరగా వైద్య ఖర్చుల నిమిత్తం 5000/ రూపా యలు ఆర్థిక సహాయాన్ని తన బాల్య మిత్రుడు అమరగాని ప్రదీప్ కుమార్ ద్వారా పంపించారు. శనివారం రోజున జూలపల్లి మండల నాయ కులతో కలిసి ప్రదీప్ కుమార్ తేలుకుంట గ్రామంలో వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందిం చారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ పైండ్ల మహేష్ గత పదేళ్లుగా వైద్యం కోసం పోరాడుతూ కుటుంబం మొత్తం ఆర్థికంగా చితికి పోయిందని మండలంలోని దాతలు మానవతా దృక్పథంతో ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మహేష్ కు ఆర్థికసాయం చేసి ఆదుకున్నందుకు దామోదర్ యాదవ్ కు తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఎంతో మంది ఆపదలో ఉన్నవారికి తన మిత్రుడు దామోదర్ తన కొలుముల దామోదర్ ఫౌండేషన్ ద్వారా పెద్దఎత్తున నిస్వా ర్థంగా సహాయ కార్యక్రమాలు చేస్తున్నారని తన కుటుంబానికి భగవంతుని ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పెంట లచ్చయ్య, సీనియర్ నాయకులు ఠాకూర్ ప్రదీప్ సింగ్,దావు సంపత్ రెడ్డి, పెద్దోళ్ల ఐలయ్య,సంగెం వేణు, అడ్డగుంట ధర్మరాజు, కోడూరి చంద్రమోళి,అలుభోజు శ్రీనివాస్, మెరుగు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## గ్రామ అభివృద్ధి నిధుల వివరాలు ఇవ్వండి

**ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ**

గోదావరిఖని,ప్రభాతవార్త:



పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించి గత ప్రభుత్వ నుండి ఇప్పటి ప్రభు త్వం వరకు గ్రామపంచాయతీకి అభివృద్ధి కొరకు ఎన్ని నిధులు వచ్చాయి? అర్హులైన పేదలకు ప్రభుత్వాల నుండి ఇప్పటివరకు ఎలాంటి పథకాలు అందాయో? వాటి వివరాలు ఇవ్వాలని... సమాచార హక్కు చట్టం ద్వారా శనివారం ఎంపీడీవో కి నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్ కోరారు..వివరాలను అందిస్తామని ఎంపీడీవో రామ్మోహన్ తెలపడం జరిగిందన్నారు..

## ఓసిపి 1లో నల్ల బ్యాడ్జీలతో నిరసన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణిలో ఉద్యోగుల బదిలీ నూతన విధానంపై యాజమాన్యం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్జి 3 ఓసిపి 1లో ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గని పిట్ కార్యదర్శి వెంకటస్వామితో కలిసి ఆయన మాట్లాడారు. గెలిచిన సంఘాలకు కనీస సమాచారము, అనుమతి లేకుండానే కార్మిక వ్యతిరేక ఉత్తర్వులను జారీ చేసిన యాజమాన్యం వెంటనే ఉత్తర్వులు వెనుకకు తీసుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పోరాటాలకు ఐఎన్టియూసి సిద్ధమని, కార్మిక వ్యతిరేక చర్యలను ఐఎన్టీయూసీ సహించదని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు కొట్టే రామచంద్రరావు, సయ్యద్ సలీం, కొండలరావు, ఆకుల శ్రీనివాస్, మదనయ్య, గంధం శ్రీనివాస్ తదితరులున్నారు.

## కేటీఆర్‌ని కలసిన కోరుకంటి

గోదావరిఖని,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని రామగుండం మాజీ శాసన సభ్యులు కోరుకంటి చందర్ శనివారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సంద ర్భంగా చందర్ మాట్లాడుతూ...జూన్ ఒకటిన అమెరికా..డల్లాస్ నగరంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో రామగుండం నియోజకవర్గం ఎంఆర్ఐలు పాల్గొం టున్నారని తెలిపారు.

## తహసిల్దార్‌ను కలిసిన డీఎస్పీ నాయకులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ నూతన తహసిల్దార్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎండి బసిరొద్దీన్‌ను శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్య క్షుడు అవ్వనూరు సతీష్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఏదుళ్ళ శంకరయ్య, ఆషాడం విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలలో టిపిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుబొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను శనివారం మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సోనియమ్మ గుడి వద్ద నిర్వహించి కేకును కత్తిరించారు, ఈ కార్యక్ర మంలో టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ వైద్యుల అంజన్ కుమార్, పార్టీ అధ్యక్షులు దొంగ ఆనం దరెడ్డి ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్, వెలుమ లక్ష్మారెడ్డి, దారం రెడ్డి , ముత్యాల రామలింగ రెడ్డి , నేరెళ్ల సతీష్ రెడ్డి, తోట్ల చంద్రశేఖర్, సంత ప్రకాష్ రెడ్డి , మేక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణాచారి , నాగుల పేట సంజీవ్, నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి, రాజు రెడ్డి , కనకట్ల జలంధర్, ముప్పారపు సాగర్, మిట్టీ శీను, నక్క అనిల్, సుల్తాన్ సుదర్శన్ , కటకం వినయ్ , గుర్రం వెంకన్న, వెంకటేష్, మర్రి లక్ష్మణ్, తాళ్ల హరి నాథ్, ఎండి ఇమామ్ , వీర బతిని ప్రసాద్, ప్రతాప్, సదాశివ రెడ్డి, కంటే అరుణ్, పాల్గొ న్నారు.

## చొప్పదండి వార్త



## కొండగట్టు హనుమాన్ జయంతి ఆదాయం రూ.కోటి 51 లక్షలు

మల్యాల, ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈ నెల 20 నుండి 22 వరకు జరిగిన పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి రూ, ఒక కోటి 51 లక్షల 72వేల 470 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు, మూడు రోజులుగా జరిగిన ఉత్సవాల సందర్భంగా, లడ్డు ప్రసాదాల అమ్మకం ద్వారా రూ79,14200, పులిహోర ప్రసాదం రూ,10,45,920, దీక్షల విరమణ టిక్కెట్ల ద్వారా, రూ,30,55,100, కేశఖండనం టికెట్ల ద్వారా, రూ,8,51,450, శీఘ్ర దర్శనం టికెట్ల అమ్మకాల ద్వారా రూ,23,04, 800 ఆదాయం సమకూరినట్లు వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించాలి

**మండల విద్యాధికారి పి మోహన్**

చొప్పదండి ప్రభాతవార్త:




ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించేలా నాణ్యమైన విద్యను బోధించాలని మండల విద్యాధికారి పి మోహన్ ఉపాధ్యాయులకు సూచించారు ఈ మేరకు గత ఐదు రోజులుగా ఉపాధ్యాయులకు అందిస్తున్న శిక్షణ ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి పాఠశాలల్లో సంఖ్యను పెంచాలని సూచించారు శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు బోధించాలని సూచించారు ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీలు కె హరికిరణ్ జి శాంతి కిరణ్ కుమార్ కే సాయన్న కే రాజేందర్ కుమార్ కే రవి ఎం సంజయ్ సునీత పద్మ పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుకులాలలో పార్ట్ టైం ఉద్యోగాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పార్ట్ టైం ఉద్యోగాల కొరకు సి ఓ ఈఅలుగునూర్ (బాలికలు) సి ఓ ఈ మానకొండూర్( బాలురు), సైనిక్ స్కూల్ రుక్మాపూర్ ( బాలురు), జమ్మికుంట (బాలురు), చింతకుంట( బాలికలు), హుజురాబాద్ (బాలికలు) చొప్పదండి ( బాలికలు) లలో గల ఖాళీగా ఉన్న అధ్యాపక , ఉపాధ్యాయ వ్యాయామ వాట్ టైంఉద్యోగాలకు అర్హత కలిగిన మహిళ / పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని డిసిఓ గోలి జగన్నాథం చొప్పదండి గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మానకొండూరు దేవంపల్లి సి ఓ ఈ గురుకుల పాఠశాల లో ఈనెల 27న సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 28న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల మానకొండూరు దేవంపల్లి లోడెమోలు నిర్వహించి ఎంపిక చేస్తామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ ఈనెల 28న ఉదయం 10 గంటలకు విద్యార్హతలు పీజీ బిఈడి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో మానకొండూర్ దేవంపల్లి సి ఓ ఈ లో హాజరు కావాలని కోరారు. మహిళా గురుకులాలలో మహిళలను పురుషుల గురుకులాలలో పురుషులను మాత్రమే ఎంపిక చేస్తామని తెలిపారు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## గురుకుల పూర్వ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

**ప్రిన్సిపల్ ఎల్ స్వాతి**

చొప్పదండి ప్రభాతవార్త:

తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల్లో చదివిన పూర్వ విద్యార్థులకు ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి తెలిపారు గురుకులాలలో చదివిన పూర్వ విద్యార్థులు 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయసు ఉన్న విద్యార్థులకు 40 రోజులపాటు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు నైపుణ్యాలను వెలికి తీసి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తారని తెలిపారు విద్యార్థులు ఈనెల 30 తేదీలోగా తమ పేరును నమోదు చేసుకోవాలని మరిన్ని వివరాలకు గురుకుల పాఠశాలల్లో సంప్రదించాలని కోరారు

## నేడు సీతారాముల ఆలయంలో ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు కూర్మాచలం రత్నాకర్ తెలిపారు ఈ మేరకు సీతారాముల విగ్రహ ప్రతిష్ట చేసుకొని 41 రోజు పూర్తి అయిన సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపకులు రంగాచార్యులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్ర మాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలి పూజ అభిషేక కార్యక్రమాలు ఉదయం ఏడు గంటల నుండి కొనసాగుతాయని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు

## ఆత్మీయ సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సివిల్ విభాగం కార్పొరేట్‌లో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహించి ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందుతున్న టి.సూర్యనారాయణను సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో ఏరియా జిఎం బి.వెంకటయ్య శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. సింగరేణిలో వివిధ హోదాలలో పని చేసి అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి, పదవి విరమణ పొందడం గొప్ప విషయమని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి యొక్క శేష జీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావ్, అధికారుల సంఘం ప్రతినిధి పి.నరేష్, డిజిఎంసివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, బేస్ వర్క్ షాప్ ఇన్‌చార్జ్ జనార్ధన్, సిమ్ టార్స్ ఇన్‌చార్జ విజయ్ కుమార్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఫారెస్ట్ అధికారి నవిన్, డివైపిఎం వంశీధర్, ఐటి ప్రోగ్రామర్ అశ్వనీ తదితరులున్నారు.

## ముగిసిన ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ తరగతులు

జూలపల్లి,ప్రభాతవార్త:

తేదీ 20-05-2025 రోజు నుండి 24-05-2025 జూలపల్లి మండల విద్యాధికారిని కె.సరస్వతి అధ్యక్షతన జూలపల్లి,ఎలిగేడు మండల ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ పైన 5 రోజుల పాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాధికారిని కె.సరస్వతి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికి ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్పీలు తెలుగు,ఇంగ్లీష్,గణితం,పరిసరాల విజ్ఞానంలో బోధనలో మెలుకువలు నేర్పించడం జరిగిందని తెలిపారు.విద్యా ప్రమాణాలు సాధించి లెర్నింగ్ అవుట్ కమ్స్ సాధించేలా ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం పైన ఈ శిక్షణ కార్యక్రమంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.జూలపల్లి,ఎలిగేడ్ మండల రిసోర్స్ పర్సన్స్ ఎన్.రాజేందర్ రెడ్డి,ఎం.సంపత్ కుమార్,ఎం.భాస్కర్,ఎం. యుగేందర్, ఎన్.రాజేష్ కుమార్,వి. త్రివేణి,సిఆర్పి లు తిరుమల,సతీష్, సీసీఓ మధు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలం సర్వపూర్ పరిధిలోని కొత్తపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహం కు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ,20 వేల నగదు సహాయాన్ని అందించారు, ఈ మేరకు శనివారం మల్యాల లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం నాయకులకు అందజేశారు, కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బ త్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి ,తక్కలపల్లి విండో చైర్మన్ తొట్ల చంద్రశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మ్యాక లక్ష్మణ్, కనకుంట్ల జలం శనిగరపు తిరుపతి,, నక్క అనిల్, జంగిల్ హనుమంతు, సదాశివరెడ్డి, బండి రవి గౌడ్, రమణ ,లక్ష్మణాచారి ,సంజీవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవీ రేసులో నేరెళ్ల సతీష్

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో రామన్నపేటకు చెందిన మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి ఉన్నారు.శనివారం కాంగ్రెస్ పార్టీ సంస్థ గత బలోపేతం చేయడానికి పిసిసి ఆదేశాల మేరకు పార్టీ ఇన్చార్జి వైద్యుల అంజన్ కుమార్ మల్యాలకు రాగా, ఈ మేరకు నేరెళ్ల సతీష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ పత్రాన్ని అందజేశారు,

# స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

రుద్రంగి ప్రభాత వార్త:



స్వంత ఇంటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం రోజున రుద్రంగి మండల కేంద్రంలో 243 ఇళ్ల మంజూరు పత్రలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పది రోజుల క్రితం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క ల చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు పత్రలను అందజేసి కొన్ని ఇళ్ల నిర్మాణాలనికి భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. పుట్టిన గడ్డ ఋణం తీసుకోవడం కోసం మీరు ఏది అడిగిన కాదనకున్న ఇచ్చే బాధ్యత మీ బిడ్డగా నేను తీసుకుంటానని ఇప్పటికే 243 ఇల్లు మంజూరి చేయడం జరిగిందని తెలిపారు. మరో 83 ఇళ్లను వారం రోజుల్లోగా మంజూరు చేస్తానని పేర్కొన్నారు. అడుగు జాగ లేని వారికోసం భూమి ఇచ్చి వారికి ఇల్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేసుకొనేవారు 400 ఫీట్లు తగ్గకుండా 600 ఫీట్లు మించ కుండా నిర్మాణం చేసుకోవాలని, ఇంటి నిర్మాణం మొదలు పెట్టిన నాటి నుండి దశల వారీగా నిధులు మీ మీ బ్యాంకు ఖాతాలో పడటం జరుగుతుందన్నారు. గతంలో కేసీఆర్ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని యావత్ రాష్ట్రాన్ని మోసం చేశారని దుయ్యబట్టారు. ఎన్నికలప్పుడు మ్యానిఫెస్టోలో పెట్టకున్నా సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందనీ అన్నారు. మీకు ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చెర్మన్ చేలుకల తిరుపతి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి శంకర్ తహసీల్దార్ పుష్పలత, ఎంపిడిఓ నటరాజ్, ఎంపివో సుధాకర్, మాజీ జడ్పీటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తర్రె లింగం, ఎర్రం గంగనర్సయ్య నాయకులు గడ్డం శ్రీనివాస్, తూం జలపతి, పుట్కపు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రయాణికుల పాలిట ప్రమాదకరంగా మర్రిపల్లి బ్రిడ్జి

**వేములవాడ రూరల్ బిజెపి అధ్యక్షులు బూరుగుపెల్లి పరమేష్ ఆరోపణ**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మర్రిపెల్లి బ్రిడ్జి కి రెండు వైపులా ప్రమాదకరంగా గుంతలు ఏర్పాడి వాహనదారులకు పరీక్ష పెడుతున్నాయనీ, బ్రిడ్జి పూర్తయి సంవత్సరకాలం అయినప్పటికీ రోడ్డు వేయకుండా వదిలి వేయడంతో ప్రయాణికులు నిత్యం నరకం చూస్తున్నారనీ వేములవాడ రూరల్ బిజెపి అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ అన్నారుశనివారం ఆయన బిజెపి నాయకులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షం కురవడంతో మర్రిపల్లి బ్రిడ్జి వద్ద గుంతలలో వాన నీరు నిలిచి బురదమయం తో రోడ్డు అధ్వానంగా మారి వాహన దారులకు చుక్కలు చూపెడుతున్నాయనీ ఉదయమే ఇలా ఉంటే రాత్రిపూట అటు ప్రయాణికులతో పాటు బస్సు డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారనీ. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే రోడ్డు నిర్మాణ పనులుపూర్తి చేసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గోపు ప్రవీణ్, గుమ్మడి శ్రీనివాస్ ,లింగంపల్లి కుటయ్య, పల్లికొండ నారాయణ, ఆది జలంధర్, సుంకరి నరేందర్ తోట శేఖర్ మర్రిపల్లి బూతు అధ్యక్షులు లక్కం తిరుపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు మాత్రమే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి

**బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన నిరుపేదలకి అందజేయాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ ఎంపీడీవో కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టగా దానికి సిబిల్ స్కోర్ ఉండాలనే నిబంధన జోడించడాన్ని, మరియు గ్రామాల్లో కేవలం అధికార పార్టీ కార్యకర్తలకే ఈ పథకం వర్తిస్తుందంటూ యువకులను మభ్యపెడుతున్నట్టు బయట ప్రచారం జరుగుతుందనీ అన్నారు., అర్హులైన పేదలను కాదని అధికార పార్టీకి అనుకూలంగా, ప్రభుత్వ అధికారులు అనర్హులను ఎంపిక చేస్తే, రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వాటన్నిటికీ కూడా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరుగురు సింగరేణి ఉద్యోగుల వారసులకు కారుణ్య ఉత్తర్వులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో మెడికల్ ఇన్వాలిడేషన్, ఎన్సీ డబ్ల్యూఎ ఉద్యోగుల డిపెం డెంట్స్ 6 గురుకి యాజ మాన్యం ద్వారా జారీ అయిన కారుణ్య నియా మక ఉద్యోగ ఉత్తర్వులను జిఎం కార్యాలయంలో ఎస్ఓటుజిఎం గోపాల్ సింగ్ శనివారం అందజేశారు. వీరికి ఆర్జీ 1 ఏరియాలో పోస్టింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. నూతనంగా ఉద్యోగంలో చేరబోయే ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటుపడాలని సూచించారు. సింగరేణి భవిష్యత్ యువ ఉద్యోగుల చేతులలో ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా పనియే ప్రత్యేక్ష దైవంగా భావించి తమ విధులకు హాజరు కావాలని, అదేవిధంగా ఈ ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లిదండ్రులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఏఐటియుసి ఆరెల్లి పోశం, సిఎంఓఎఐ క్రాంతి కుమార్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, జిఎం ఆఫీస్ ఇన్చార్జి రాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సీనియర్ పిఓ. శ్రావణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న సేవలో సినీ హీరో

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని చంటిగాడు మూవి హీరో బాల ఆదిత్య, యాక్టర్ కౌశిక్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకొని సేవలో తరించారు. స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అర్చకులు వారిని ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# పరామర్శ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు గొల్లపల్లి రాము కుమార్తె నక్షత్ర ఇటీవల అకాల మృతి చెందగా, అదేవిధంగా కర్నాల రాములు అకాల మరణం చెందగా వారి కుమారుడు బాబును బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కర్ బాలాజీ శనివారం పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ఎక్కల్ దేవి కొమురయ్య, బైరగోని సురేష్, బరకం రమేష్, సురభి సురేష్, గుంటి పర్శ రాములు, మల్లవేని విజయ్, కర్నాల కృష్ణ స్వామి, బైరగోని శ్రీనివాస్, మస్నం ప్రశాంత్ తదితరులున్నారు.

# గంజాయి విక్రయించడానికి ప్రయత్నించిన వ్యక్తి అరెస్ట్

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణ చెందిన సయ్యద్ అమీర్ అనే యువకుడు గంజాయిని విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అమీర్ తన వద్ద ఉన్న గంజాయిని ఇతరులకు అమ్మడానికి ప్రయత్నించగా సమాచారం అందడంతో పట్టుకోవడం జరిగిందని అతని నుండి రూ. 8275 విలువ చేసే 311 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయిని సేవించినా, గంజాయి విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# నర్సింగాపూర్ లో ఇందిరమ్మ గృహానికి భూమి పూజ

చందుర్తి మే 24 ప్రభాతవార్త:



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింత వంటి రామస్వామి, మాజీ ఉపసర్పంచ్ కాసారపు శ్రీనివాసరెడ్డిలు భూమి పూజ చేశారు, గ్రామానికి 33 ఇందిరమ్మ గృహాలు మంజూరు కాగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధి దారులు చందుర్తి మండల కేంద్రంలో మంజూరు పత్రాలు అందుకున్నారు, ఇందులో యెల్ల లత గృహ నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా నిరుపేదలు ఇండ్ల కోసం ఎదురు చూడగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కళలను సకారం చేశారన్నారు, గ్రామంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరయ్యే విధంగా స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఇల్లంతకుంట గణేష్, ఎర్రం శ్రీమన్నారాయణ, కొలకాని నగేష్, దేవయ్య, గంగాధర్, గడదాసు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

## ఘనంగా మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





క్రమశిక్షణకు మారుపేరు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రం లోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పీ సీ సీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలుశనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. మహేష్ కుమార్ గౌడ్ క్రమశిక్షణకు మారు పేరు మహేష్ కుమార్ గౌడ్. తో సుదీర్ఘ అనుబంధం ఉందికాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, ఎన్ ఎస్ యూ ఐ నాయకుడిగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అందర్నీ సమ న్వయం చేసి, రేవంత్ రెడ్డి కి అండగా నిల్చి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. మహేష్ కుమార్ సేవలను అధిష్టానం గుర్తించింది. గత ప్రభుత్వ పథకాలకు తోడు, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రూ.500 లకే సిలిండర్ అందజేస్తోంది.. ఎన్నికల ప్రణాళికలకు అమలు చేస్తున్నాం. దేశంలో రుణ మాఫీ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. రుణ మాఫీ చేయలేక బీ ఆర్ ఎస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసింది. గత ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయలేదు.. రైతులకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసింది. సన్నరకాలకు రూ.500బోనస్ అందిస్తున్నాం. నిరుపేదలందరి కడుపు నింపాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నూరుశాతం అర్హతకు అనుగుణంగా రేషన్ కార్డులు జారి చేస్తోంది. అన్ని రాజకీయ పార్టీల సమన్వయంతో బీ సి లకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపించారు. బీసీ రిజర్వేషన్ ల పెంపు లో మహేష్ కుమార్ గౌడ్ పాత్ర ఎనలేనిది.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో విజయం సాధిస్తాం. మహేష్ కుమార్ గౌడ్ ను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు బండ శంకర్, రాజ్యాంగనందయ్య చలగల రాజేందర్ శ్రీనివాసరెడ్డి రాధా కిషన్ రావు కొత్తమోహన్ దుర్గయ్య, గాజుల రాజేందర్, పుప్పాల అశోక్, మైపా ల్, రఘు వీర్ గౌడ్, స్వామిరెడ్డి తదితరు పాల్గొన్నారు

# ట్రినిటిలో ముగిసిన ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

**- ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ట్రినిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ శనివారం ముగిసింది. 10కి పైగా బహుళ జాతీయ కంపెనీలు పాల్గొని ఉద్యోగం పొందిన విద్యార్థులకు ట్రినిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వారి ఆయా కంపెనీల నియామక పత్రాలు ఉద్యోగం పొందిన విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.గణేష్, ఏఓ సురేష్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ హెచ్ఓడిలు డాక్టర్ నటరాజన్, రాజిరెడ్డి, స్వాతి, ప్రభాకర్, పద్మిని, చొప్పరి వంశీ, చందు, రిక్రూట్మెంట్ రిప్రజెంటేటివ్ నరేందర్ తదితరులున్నారు.

# ఐకెపి వరి కొనుగోలు కేంద్రాల్లో అధికారుల నిర్లక్ష్యం

**రైతుల ఆవేదపట్టించుకోని అధికార యంత్రాంగం**

ప్రభాత వార్త-ఎలిగేడు:



ఆరుగాలం కష్టపడి పండించిన పంటను వరి కొనుగోలు కేంద్రాల్లో పోసి నెలలు గడుస్తున్న కొనుగోలు చేసిన మిల్లులకు తరలించకపోవడంతో వర్షాలకు వడ్లు మొలకెత్తి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాంట వేసిన వడ్లను మిల్లర్లకు తరలించక నిర్లక్ష్యం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు వర్షానికి మొలకలు వచ్చిన నిర్వాహకులు నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు పరిశీలించి ఆదేశించిన క్షేత్రస్థాయిలో అధికారులు నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారని అడుగుతే మిల్లర్లు వడ్లను తీసుకుంటూ లేరని ఒకసారి అలాట్మెంట్ లేదని ఒకసారి కుంటి సాకులు చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అలాట్మెంట్ లేకుండా వడ్లను ఎలా కొనుగోలు చేశారని ముప్పిరి తోట రైతులు నిర్వాహకులకపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని వరి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలని రైతులు కోరుకుంటున్నారు ఈ విషయమై డిఆర్డిఏ పిడి వివరణ కోసం ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాలేదు

# పెండిరగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెండిరగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, రాఘవ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇప్పటివరకు 13 వేల 500 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 3 వేల 500 క్వింటాళ్లు సైతం నాణ్యత ప్రమాణాలు రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సెంటర్ ఇంచార్జి కు సూచించారు. తడిసిన ధాన్యం ఆరబెట్టిన తర్వాత తేమ శాతం రాగానే తూకం వేసి కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన గన్ని బ్యాగులు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాఘవ పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అదనపు హమాలీలను ఏర్పాటు చేసి పెండిరగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ 3 నుంచి 4 రోజులలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, మే 25న ఆదివారం నాడు (రేపు) ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు!! జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు పెద్దపల్లి జిల్లాలో 90 మంది అభ్యర్థులు హాజరవుతారని, పెద్ద కాల్వల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో ప్రశ్నా పత్రాలు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని,!! పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ అనుమతి లేదని అన్నారు. పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి!! కన్వీనర్ జేఎన్టీయూకు పంపాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి అరగంటకు అభ్యర్థులకు సమయం తెలిసేందుకు గంట మోగాలని , పరీక్ష కేంద్రాల పరిసరాల్లో న జిరాక్స్ షాపులను మూసివేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ఆఫ్ గ్లోరి క్రూసేడ్స్ హూలీ స్పిరిట్ మూమెంట్ పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని సి ఎస్ ఐ మిషన్ కాంపౌండ్ గ్రాండ్ లో గాడ్లి ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో పవర్ ఆఫ్ గ్లోరి క్రూసేడ్స్ హూలీ స్పిరిట్ మూమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ . ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షు, ప్రసంగికులు ప్రవర్త గాడ్లి మరియు జగిత్యాల నియోజకవర్గం పాస్టర్స్ చైర్మన్ డాక్టర్ జీవరత్నం నియోజకవర్గం అధ్యక్షులు డాక్టర్ సిల్వాన్ రూరల్ అధ్యక్షులు పాస్టర్ బెన్నీ పాస్టర్ జాన్ వెస్లీ గారు, క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తున్నారు

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

ధర్మపురి, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని , దాంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. ధర్మపురి మండలం జైన, దొంతాపూర్ , మగ్గిడి గ్రామాల్లో గల వరి కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా జరుగుతున్నాయని ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప వాస్తవానికి వరి కొనుగోళ్లలో జాప్యం జరుగుతుందని ఆరోపించారు. అకాల వర్షానికి మరి ధాన్యం తడిసి రైతులు తీవ్ర నష్టపోయారని, తూకం వేసిన ధాన్యం బస్తాలు సైతం నిల్వలు అలాగే ఉన్నాయని , లారీల కొరతతో రైతులు వాటికోసం ఎదురు చూ స్తున్నారని పేర్కొన్నారు. తూకం సమ యంలో క్వింటాల్ కు 6 కిలోలు కోత కోస్తున్నారని విమర్శించారు. అలాగే సివిల్ సప్లై డి ఎం, డి ఎస్ ఓ లతో ఫోన్లో మాట్లాడి జైన గ్రామంలో 2600 బస్తాల వరి ధాన్యం తూకం వేసి ఉందని, వాటిని వెంటనే లారీలలో రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో తడిసిన ధాన్యాన్ని ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేశామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# చిన్న వయసులో లుకేమియా వ్యాధితో బాధపడుతున్న బాలుడు

### కుమారుని చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని వేడుకోలు

గొల్లపల్లి , ప్రభాతవార్త :



అభం శుభం తెలియని ఆ పిల్లాడు ఆటపాటలతో హాయిగా గడపాల్సిన వయసులో పెద్ద వ్యాధి రావడంతో వైద్య పరీక్షలు నిర్వహించగా లుకేమియా వ్యాధితో బాధపడుతున్నాడని డాక్టర్లు నిర్ధారించారు చికిత్స కు 30 లక్షల వరకు ఖర్చవుతుందని డాక్టర్లు తెలపడంతో బాబు చికిత్స కు దాతలు ఆర్థిక సహకారం అందించి ఆదుకో వాలని బాలుడి తల్లిదం డ్రులు వేడుకుంటు న్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని గోవిందు పల్లెకు చెందిన ఎదులా పురం రమేష్, లావణ్యలకు ఒక్క కొడుకు హర్షవర్ధన్(13) లుకేమియా వ్యాధితో బాధపడు తున్నాడు తండ్రి రమేష్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ కుటు ంబాన్ని పోషించుకుంటున్నాడు. 15 రోజుల క్రితం హర్షవర్ధన్ కు జ్వరం రావటంతో జగిత్యాలలోని ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించి చికిత్స చేశారు ప్లేట్లెట్స్ తగ్గి జ్వరం తగ్గకపోవడం తో కరీంనగర్లోని ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించగా బాలుడు లుకేమియా బాధపడుతున్నాడని చికిత్స కోసం హైదరాబాద్కు తీసుకువెళ్లాలని డాక్టర్లు సూచించారు. హైదరాబాదులోని అమెరికన్ సిటిజన్ ఆసుపత్రిలో వైద్యులకు చూపించగా వ్యాధి తీవ్రత బాగా ఉందని వెంటనే అడ్మిట్ కావాలని సూచించడంతో ఆసుపత్రిలో అడ్మిట్ చేయించాడు.నెలరోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స అందించిన అనంతరం సంవత్సర కాలం పాటు ఆసుపత్రి కి దగ్గరలో ఉంటూ చికిత్స చేయించుకోవాలని డాక్టర్లు సూచించారన్నాడు. వైద్య చికిత్సకు సుమారు 30 లక్షల వరకు ఖర్చవుతాయని డాక్టర్లు చెప్పడంతో డ్రైవర్ వృత్తి పై జీవించే తమ కుటుంబానికి అంత ఖర్చు పెట్టే ఆర్థిక స్తోమత లేదని ఆస్తిపాస్తులు సైతం ఏమి లేవని దయార్థ హృదయులు స్పందించి తమ కుమారుని అనారోగ్య చికిత్సకు ఆర్థిక సహకారం అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఫోన్ పే, జి పే 9491107808 ,బ్యాంకు ఖాతా నం.34782864424, యస్‌బి ఐయఎస్000 7481 ఎదులాపురం రమేష్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా

# ఆదిత్య హోటల్ నాలాపై ఉన్న నిర్మాణాన్ని కూడా తొలగించాలి

- కక్ష పూరిత వైఖరిని ని కార్పొరేషన్ అధికారులు విడనాడాలి

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ పరిధిలో రోడ్లను నాళాలను ఆక్రమించి చేసిన నిర్మాణాలను తొలగించడంలో నగర పాలక సంస్థ పనితీరు అభినం దనీయమని అలాగే మార్కండేయ కాలనీ రోడ్డు వెడల్పు మాస్టర్ ప్లాన్ ప్రకారం చేయడానికి అడుగులు పడడం శుభసూచకమని అయితే మార్కండేయ కాలనీ ఆదిత్య హోటల్ పక్కన ప్రధాన నాలాపై స్లాబ్ వేసి సిసి రోడ్లు నిర్మాణం చేసిన మార్గాన్ని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. ..నూతన మున్సిపల్ చట్టం2019 ప్రకారం నాళాలపై కానీ నాలాకు ఆనుకొని ఉన్న నిర్మాణాలు చేసే వారిపై రామగుండం నగరపాలక సంస్థ అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అలాంటి నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. అనేకసార్లు ఆదిత్య రెసిడెన్సి పక్కన నాలాపై స్లాబ్ నిర్మాణం జరిగిందని ,నిబంధనలకు విరుద్ధంగా ,నిర్మాణమైన స్లాబ్ ను తొలగించాలని రామగుండం నగరపాలక సంస్థ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా నాలాపై ఉన్న నిర్మాణం పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు.వర్షాకాలంలో స్లాబ్ నిర్మాణం కోసం నాలాలో నిర్మించిన పిల్లర్ల వల్ల చెత్తాచెదారమంతా జామై పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇలా నాళాలపై నిర్మాణం వల్ల అనేక ప్రాంతాల్లో నాళాల నీరు బయటికి పొంగి పొర్లడం జరుగుతుందని దీనివల్ల కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అయినవాడికి ఆకులో కాని వాడికి కంచంలో పెట్టే పద్ధతిని ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు విడనాడాలని అన్నారు. రామగుండం కార్పొరేషన్ లో ఒక బలమైన నాయకత్వం ఉన్నందున ఈ పరిస్థితుల్లోనే మాస్టర్ ప్లాన్ అమలు చేయడానికి అధికారులంతా కసరత్తు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పాలిటెక్నిక్ లో హర్షకు 772 వ ర్యాంక్

సత్తుపల్లి మే 24 ప్రభాత వార్త:

ప్రభుత్వం శనివారం విడుదల చేసిన పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ఫలితాల్లో సత్తుపల్లివిశ్వశాంతి విద్యాలయానికి చెందిన ఎండి హర్షియా బైపీసీ విబాగంలో 772వ ర్యాంకు, ఎంపీసీ విభాగంలో 1235 వ రాంక్ సాధించింది పాఠశాల పేరు నిలబెట్టింది .ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో హర్షియా 569 మార్కులు సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు నరుకుళ్ళ సత్యనారాయణ, ఉపాధ్యాయులు హర్షియాకు అభినందనలు తెలిపారు. ముస్లిం మైనార్టీ విద్యార్థినుల విభాగంలో ఖమ్మం జిల్లాలో అత్యధిక మార్కులు(569 )సాధించిన విద్యార్థినిగా హర్షియాకు ప్రత్యేక గుర్తింపు లభించింది.

# పాలిసెట్‌లో కోరుట్ల విద్యార్థికి 53 వ ర్యాంకు

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రం వెల్లడించిన పాలీసెట్ 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలలో అక్షర పాఠశాలలో పదవ తరగతి చదివిన పాలెపు కార్తిక్ రాష్ట్రస్థాయిలో 53 వ ర్యాంకు సాధించాడు. అదే పాఠశాలలో చదువుతున్న ఆదిత్య రాహుల్ 2035, కోట శశాంక్ 2100 ర్యాంక్ సాధించారు.వీరిని పాఠశాల కరస్పాండెంట్ వెంకట సిద్దార్థ, డైరెక్టర్ ప్రియాంక, హెడ్మాస్టర్ సతీష్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం ప్రశంసించారు.

# పారిశుద్ధ కార్మికుల సంరక్షణ భాధ్యత మన అందరిది

### -డిపిఓ మదన్మోహన్, డి ఆర్ డి ఓ రఘువరన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పారిశుధ్య కార్మికుల రక్షణ ,భద్రత గౌరవం ,వారిని కాపాడు కాపాడాల్సిన బాధ్యత మన అందరిదీ అని డిపిఓ డిఆర్డిఓ లు సూచించారు యునిసెఫ్ ఆధ్వర్యంలో ఐడిఓసి లో మండల పంచాయతీ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, పారిశుధ్య కార్మికులకు జరిగిన శిక్షణలో పాల్గొని వీరిని అన్ని విధాలుగా కాపాడవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిపిఓ మదన్ మోహన్ మరియు డిఆర్డిఓ రఘువరన్ నిర్దేశించారు జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ నాటికి అందరూ పారిశుధ్య కార్మికులకు బీమా సౌకర్యం కల్పించుట వారికి ఆరోగ్య పరీక్షలు తరచుగా నిర్వహించుట రక్షణ కవచాలు అందజేసి వాడుకునేలా చేయు నట్లు సూచించారు వారి జీవన అలవాట్లు పని పద్ధతులు ఆర్థిక సమస్యలు, వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా పారిశుద్ధ కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలు , అందుకున్న పథకాలు గురించి యునిసెఫ్ సమన్వయ కర్త కిషోర్ స్వామి శిక్షణలో బోధించారు తడి పొడి చెత్త నిర్వహణ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు ప్రమాదకర చెత్త నిర్వాహన షెడ్ వినియోగం వర్మీ కంపోస్ట్ తయారు గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత పెంపొందించే అంశాలపై స్వచ్ఛభారత్ సమయకర్త రమేష్ బోధించారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛ స్వచ్ఛ భారత్ జిల్లా కన్సల్టెంట్ చిరంజీవి హరిణి ఎంపీ ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

ధర్మపురి వార్త

# స్వయం ఉపాధి వైపు యువత చూపు

### రెండవ రోజు ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్వ్యూలు

ఎండపల్లి, ప్రభాతవార్త:



నిరుద్యోగ యువకులకు జీవనోపాధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ వికాసం పథకానికి ఇంటర్వ్యూలకు భారీ ఎత్తున నిరుద్యోగులు హాజరయ్యారు, గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఇంటర్వ్యూలకు నిరుద్యోగ యువత నుండి అనూహ్య స్పందన లభించింది,శనివారం నిర్వహించిన బీసీ దరఖాస్తుదారులకు బ్యాంకుల వారీగా ఇండియన్ బ్యాంకు పాత గూడూరు 118, ఎస్బిఐ వెల్గటూర్ 46 తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కుక్కల గూడూర్,25 తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాజరాంపల్లి 91, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ధర్మారం 110, బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తపేట 74 ,కే డి సి సి బ్యాంక్ వెల్గటూర్ 14 ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ధర్మారం 171, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కప్పారావుపేట 2, మొత్తం 671 దరఖాస్తుదారులు హాజరైనారని, కాగా ఇతరత్రా కారణాలవల్ల ఇంటర్వ్యూలకు హాజరు కాని పలు కార్పొరేషన్ల దరఖాస్తుదారులు సోమవారం హాజరు కావచ్చని ఇన్చార్జ్ ఎంపీడీవో యు, నరేష్ కుమార్ తెలిపారు.

# బిబికే క్రీడా పోటీలు అభినందనీయం

### -రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి

### -విజేతలకు బహుమతులు ప్రధానం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలం లోని భీం రాజ్ పల్లి గ్రామం లో బీబీకే ( భీం రాజ్ పల్లి బొమ్మన కుమార్) ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలు అభినందనీయమని రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని భీం రాజ్ పల్లి గ్రామంలో మహిళలకు ప్రత్యేకంగా నిర్వహించిన ముగ్గులు, కబడ్డీ, కోకో పోటీల లో గెలుపొందిన విజేతలకు కృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులు, మెడల్స్ అందజేశారు.ఈ సందర్భంగా రిటైర్డ్ జెసి కందుకూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నా స్వగ్రామమైన మారుమూల పల్లెనటువంటి భీమ్ రాజ్ పల్లి గ్రామంలో తన పేరుతో పాటు గ్రామం పేరు కలుపుకొని బి బి కే ఆధ్వర్యంలో సామాజిక సేవలు చేయడం, యువతను ప్రోత్సహించేందుకుగాను క్రీడా పోటీలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. బిబికే సేవా కార్యక్రమాలకు భవిష్యత్తులో తన వంతు సాయం అందిస్తామన్నారు. సామాజిక సేవలు, యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు భవిష్యత్తులో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో బి బి కే ఫౌండర్ బొమ్మన కుమార్, గ్రామ పెద్దలు కంది స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పేదవాడికి సొంతిల్లు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- 561 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ

కొనరావుపేట, ప్రభాతవార్త:





ప్రతీ పేదవాడికి సొంతిల్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం కొనరావుపేట మండలంలో రెండో విడత 561 ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ ఉత్తర్వులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజక వర్గంలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపు నిచ్చారు. కొనరావుపేట మండలంలోని బ్రిడ్జీలు త్వరితగతిన పూర్తి చేయిస్తామని తెలిపారు. మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ కొనరావుపేట మండలంలో 561 మంది లబ్ధిదారులకు పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ప్రభుత్వ ంఅందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవీ వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. 30 రోజుల్లో నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయ, మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అంది స్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, పిడి హౌసింగ్ శంకర్, ఎంపిడిఓ శంకర్ రెడ్డి, తహశీల్దార్ వరలక్ష్మి, మార్కెట్‌డైరెక్టర్లు, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**-సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్**
**-గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సిసిఎల్ఏ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :

గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం నాడు ఉదయం 10 30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు .పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని, అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్




మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు లబ్దిదారుల వినూత్న నిరసన

**దళితబంధు లబ్దిదారులు అంబేద్కర్ విగ్రహానికి వినతి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



అనాటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు లబ్దిదారులకు రెండోవ విడుత నిధులు మంజూరులో మొదటి విడుతలో ఐదు లక్షల వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దళిత రెండోవ విడుత రాని బాధితులు దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దళితబంధు లబ్దిదారులు మాట్లాడుతూ గత 16 నెలలుగా రెండోవ విడుత నిధుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం నిమ్మకు నిరెత్తనట్లు వ్యవహరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. జవనరి 27న ఎస్సి కార్పోరేషన్ ఈడి నుండి ఆర్డర్ జారీ చేసినప్పటికి గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టక పోవడం, అనేక మార్లు ప్రజావాణీలో కలెక్టర్‌కు వినతి పత్రం అందించినట్లు వారు తెలిపారు. మొదటి దపాలో వాహనాలు తీసుకున్నవారు, మొదటి విడుత మంజూరు అయిన వాళ్లకే మళ్లి నిదులు మంజూరు చేయడానికి జిల్లా కలెక్టర్, ఎస్సి కార్పోరేషన్ ఈడి లిస్ట్ తయారు చేస్తున్నారని తమకు సమాచారం అందిందని, మొదటి విడుత అందని వాళ్లకు ఇవ్వకుండా రెండోవ విడుత నిధులు మంజూరు చేస్తే కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. కడుపు నిండినోళ్లకు ఇంకా పెడుతారా..? ఒక్కరోజు మాతో కలిసి కార్యక్రమాలకు రానీ వాళ్లకు ఎలా మంజూరు చేస్తారని వారు ప్రశ్నించారు. కడుపుకాలి రోడెక్కి పోరాటాలు చేసిన వారికి అరెస్టులు, కేసులు కడుపు నిండిని వాళ్లకు రెండోవ విడుత నిధులా..? ఇదెక్కడి న్యాయం అని వారు ప్రశ్నించారు. మొదటి ప్రాదాన్యత 5లక్షల వారికి ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. తదనంతరం నిధులు ఉన్న వారికి రెండోవ విడుత మంజూరు చేయాలని వారు అన్నారు. లేని పక్షంలో అధికారులతో పాటు కాంగ్రెస్ మంత్రుల, నాయకుల ఇండ్లు ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమతి సభ్యులు కొలుగూరి నరేష్, శనిగరపు రవీందర్, సరిత, సౌజన్య, కోమలు, సమ్మక్క, గూడెపు వంశీ, పాత రాజేష్, వంశీ, భాగ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యం

**కొనుగోలు కేంద్రాల్లో మొలకెత్తుతున్న ధాన్యం**

చందుర్తి, మే24: ప్రభాతవార్త:



ఆరుగాలం కష్టపడి పంట పండించిన అన్నదాతలు కష్టాల పాలవుతున్నారు, కొనుగోలు కోసం ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చి నెలరోజులు గడస్తున్నా కొనుగోలు చేసే నాథుడే కరువయ్యాడు. ధాన్యం రాశుల వద్దనే రైతులు రాత్రిబవళ్లు కాపలా కాస్తున్నారు. నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షం తో చందుర్తి మండల కేంద్రం తో పాటు మల్యాల, నర్సింగాపూర్ తదితర గ్రామాల్లో వడ్లు తడిసి మొలకలొస్తున్నాయి. చందుర్తి మండల కేంద్రానికి చెందిన రైతు గంగాధర్ ధాన్యం తడిసి మొలకెత్తాయి. వర్షం తగ్గగానే కవర్లు తీసి ధాన్యం ఆరబెట్టడం, ముసురు రాగానే మళ్లీ కవర్లు కప్పడం పనిగా మారింది. ధాన్యం తడిసి మొలకలు వస్తున్న ఇంత వరకూ అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులుగాస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లను త్వరితగతిన కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# గోదావరిఖనిలో ఘనంగా తిరంగా యాత్ర

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




ఆపరేషన్ సిందూర్‌తో భారత సైన్యం చూపెట్టిన పరాక్రమాన్ని, ధైర్య సాహసాలను కీర్తిస్తూ భారత సైనిక చర్య విజయానికి మద్దతుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ విదేశీ శక్తులు భారత్‌ను ఓడిరచాలనుకుంటున్నాయని, ఎందుకంటే భారత్ ఆయుధ దిగుమతి మార్కెట్, తయారీ రంగంలో వారిని అధిగమిస్తోందని, వారు భారత్‌ను స్వయంపురోగత రక్షణ వ్యవస్థ కలిగిన దేశంగా మారడాన్ని కోరుకోవడం లేదని, వారు నియంత్రించగల ప్రభుత్వాన్ని కేంద్రంలో చూడాలనుకుంటున్నారని అన్నారు. భారతీయ ప్రతిపక్షాలు నరేంద్ర మోడీ ఓడిపోవాలని కోరుకుంటున్నారని, కానీ ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్‌కు, ఉగ్రవాదులకు, తీవ్రవాదులకు మన దేశ సైనికులు వైమానిక రక్షణ వ్యవస్థతో దిమ్మతిరిగేలా చుక్కలు చూపించారని,!! ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేశారని అన్నారు. ఈ యాత్రలో బిజెపి నాయకులు, కార్యకర్తలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజన్న సేవలో కరీంనగర్ ఏసిపి

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని శనివారం కరీంనగర్ ఏసిపి వెంకటస్వామి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. గతంలో వేములవాడ టౌన్ సిఐగా ఆయన పని చేశారు.

